ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

★ ఉదయం Regd. A-309.

త్వరలోనే ఆరంభం
ఆల్సా రెస్టారెంట్
అల్సా హోటల్ వారి
అండర్ గ్రౌండ్ ఎయిర్ కండిషన్డ్ విభాగం
సికిందరాబాద్. స్టేషన్ ఎదుట
ఫోన్ : 74211
(Jamsheed).

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

విద్యార్థులకు అపూర్వ అవకాశం!
మీ పరీక్షా ఫలితాలను గురించి దిగులుపడకండి వృథా ఖర్చు అధికకాలము, కాలయాపనను తగ్గించే దారికు వెంటనే ఆంధ్రా మెట్రిక్ ఇంటర్. ఎస్. ఎస్. సి (పబ్లిక్-8వ తరగతి)
చేరండి
మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు
శ్రీనివాస కాలేజ్ ఆఫ్ కాంపిటీషన్స్
3-4-424, నారాయణగూడ, హైదరాబాద్
(A. A.)

సంపుటి: 3 సంచిక 202 * సికిందరాబాద్ 26-4-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయాపైసలు

వచ్చేనెల 15న ఢిల్లీలో కాశ్మీర్ చర్చలకై ఆరవ సమావేశం

ఇండియా, పాక్ ప్రతినిధుల సంయుక్తప్రకటన

కరాచీ, ఏప్రిల్ 25 (పి.టి.ఐ.)

కాశ్మీర్, తత్సంబంధమైన ఇతర సమస్యలపై ఇండియా-పాకిస్తాన్ మంత్రుల స్థాయి చర్చలలో ఆరవ సమావేశం వచ్చే మే నెల14వ తేదీనుండి న్యూఢిల్లీలో జరపాలని నిర్ణయం జరిగినట్టు నేడిక్కడ అధికారిక రీతిగా ప్రకటన వెలువడింది.

నేడు ఉదయం 45 నిముషాలపాటు చర్చల అనంతరం విలేకరుల గోష్ఠిలో పాల్గొంటూ ఇండియా హైకమిషనర్ శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్, భుట్టో పై నిర్ణయాన్ని ప్రకటించారు.

'అల్టిమేటమ్' ప్రసక్తే లేదని భుట్టో వివరణ

కాశ్మీర్ విషయాన్ని వేరు వేరు పైపులు పేరిట చేయడం పరిష్కరించాలని పాకిస్తాన్ ఇండియాకు అల్టిమేటమ్ ఇచ్చినట్టుగా పత్రికలలో ప్రచురితమైన వార్తలను భుట్టో ఖండించారు.

"ఉభయ దేశాల వైఖరులలో ఎంతటి అంతరమున్నా ఇంకా అభిప్రాయ భేదాలున్నాయి ఉన్నాయి కనుక అల్టిమేటమ్ ఇచ్చే ప్రసక్తే లేదు" అని భుట్టో అన్నారు.

కాల పరిమితి విధింపు సాధ్యం కాదు'

ఈలాంటి సమస్యలపట్ల ఏదో ఒక వైఖరినే తప్పని పరిగా అనుసరించి తీరాలని పట్టుదల కాని కాలపరిమితిని విధించడం కాని సాధ్య పడదని భుట్టో వివరించారు.

సత్వర పరిష్కారమే ఉభయ దేశాల అభిమతం

"ఈ విషయాన్ని వీలైనంత త్వరగా

(మిగతా 6వ పేజీలో)

కలికానికైనా కానరాకుండా నగర మార్కెట్ లో చక్కెర అంతర్ధానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు ఏప్రిల్ 25

చక్కెర కొరత కారణంగా పలు నగరాలలోని ప్రజలు ఇటీవల కొన్ని వందల సార్లు ఎన్నడూ లేనంతగా చిక్కులను ఎదుర్కొంటున్నారు.

చక్కెరను సక్రమంగా వినిమయదారులకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఎంత గట్టి చర్యలు గైకొన్నప్పటికీ చిల్లర వర్తకులు చక్కెర విల్వలు లేవు. అని చెబుతున్నందున ఈ మధుర పదార్థం కలికానికైనా కానరాకుండ పోయింది.

గృహిణులు ప్రతి దుకాణం తిరిగి చివరకు కంట్రోలు ధర కిలో 1 రు. 1-18 ఉన్న చక్కెరను రు. 2-50 చెల్లించి కొనుగోలు పోవల్సి వస్తున్నది.

కాఫీ, టీల ధరల హెచ్చింపు

కొందరు హోటల్ యజమానులు కాఫీ టీల ధరలను పెంచినందున, ఆ పానీయాలు లేదే ఒక్కరోజు కూడా ఉత్సాహంగా పని చేయలేని అల్పాదాయాలు గల వేలాది ప్రభుత్వోద్యోగుల పని కొంచెం ఇరకాటంగా తయారయింది.

నిజామనుమయంలో నేడుహోటళ్ళకు వెళ్ళిన సెక్రటేరియట్ ఉద్యోగులు ఈ పానీయాల రేటు కి మండి 5 నయాపైసలకు పెరిగినట్లు తెలుసుకొని దిగ్భ్రాంతులైనారు చక్కరకు ఎక్కువ ధర చెల్లించాల్సి వచ్చినందున ఈ పానీయాల ధరలను పెంచడం అని వార్యమైనట్లు ఒక హోటల్ యజమాని ఆంధ్రభూమి ప్రతినిధితో అన్నారు.

కాని విహారి చగా హోటల్ యజమానులకు చక్కెర సరఫరాకు ప్రత్యేకంగా కూపన్ పుస్తకాలు యిచ్చినట్లు హోటళ్ళ యజమానులు పట్టణాలలో, నగరంలో ఏర్పాటు చేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ అమ్మకపు దుకాణాలనుండి చక్కరను కంట్రోల్ ధరలకు తెచ్చుకోవచ్చునని తెలిపింది. మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న చౌక ధర డిపోలలో కూడా చక్కర విల్వలు లేనట్లుగా చెబుతున్నట్లు తెలుస్తున్నది

తమ వద్ద చక్కెర విల్వలు కేవలం ఐస్తాలు మాత్రమే ఉన్నదని, దుకాణాల అవసరాలకు ఇది చాలదని కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆదనంగా చక్కర విల్వలను కదుపల చేయడానికి నిజాం షుగర్ ఫ్యాక్టరీ అధికారులను కోరడం జరుగుతుందని ఆ ప్రతినిధి అన్నారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ డిపోలు ద్వారా అమ్మకం

జంట నగరాలలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ డిపోలు, చిల్లర వర్తకులకు, పైపెచ్చు దారులకు పరిమిత మొత్తాలలో చక్కరను, నేటి మధ్యాహ్నం నుండి అమ్మడం ప్రారంభించారు.

జిల్లా కలెక్టరు ప్రతినిధి పర్యవేక్షణం క్రింద హైదరాబాదు డిపోలో నూరు బస్తాలకు పైగా చక్కరను పాయ త్రానికల్లా అమ్మారని అయన అన్నారు.

రేపు ఉదయానికల్లా మార్కెటుకు సమృద్ధిగా చక్కరను కదుపల చేస్తారని క్రమంగా పరిస్థితి మెరుగవుతుందని ప్రభుత్వాధికారి ఒకరు అన్నారు.

ఢిల్లీ చర్చలు ఫలిస్తే శిఖరాగ్ర సమావేశానికి అవకాశం

స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (పి.టి.ఐ.)

కాశ్మీర్ సమస్యపై ఢిల్లీలో జరుగనున్న ఆరవ ఘట్టం చర్చల అనంతరమే నెహ్రూ-అయూబ్ సమావేశ అవకాశాలను పరిశీలించడం సాధ్యమని సర్దార్ స్వరణ్ సింగ్ నేరుగాత్రి ఇక్కడ అన్నారు.

కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్ మంత్రివర్గ స్థాయిలో కరాచీలో జరిగిన ఐదవఘట్టం చర్చలలో పాల్గొని తిరిగి రాగానే పత్రికా విలేకరులతో పత్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

"శిఖరాగ్ర సమావేశానికై మా ప్రభుత్వాలకు ఏమువేసే విషయాలు పట్టే చెలలో ఎదురవుతున్న చర్చల వ్యత్యాస పరిశీలనపై ఆధారపడిఉంటాయి" అని ఆయన అన్నారు.

గత నవంబర్ నెలలో చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నట్టుగా నెహ్రూ-అయూబ్ సమావేశం జరపవలసిన సమయం ఆసన్నమైనదాఅనే విషయం పై శ్రీ భుట్టోకు తమకు మధ్య యింకా చర్చలు జరగలేదని ఆయన అన్నారు.

ఇరుదేశాల వైఖరులలోని వ్యత్యాసం అధికంగానే ఉన్నప్పటికి వచ్చే నెల మధ్యలో మరో ఘట్టం సంప్ర

(మిగతా 6వ పేజీలో)

ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యాలయానికుగాను న్యూఢిల్లీలో భారత ప్రభుత్వం నిర్మించిన భవనం దృశ్యం: ప్రధాని నెహ్రూ ఈ నూతన భవనానికు ఈ నెల 24న ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం రెండవ చిత్రంలో చూడవచ్చు.

మహారాష్ట్ర మంత్రుల హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ హామీ

కేంద్రంనుండి వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన: ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఏ ప్రిల్ 25

కృష్ణా, గోదావరీ నదీజలాల సమస్యపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డు పట పునఃపరిశీలిన జరుపగలమని, కేంద్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫిజ్ మొహమ్మద్ ఇబ్రాహీం మహారాష్ట్రకు చెందిన మంత్రుల స్థాయి ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్టు వెలువడిన వార్తను గురించి స్పష్టీకరణ చేయవలసిన దిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

మహారాష్ట్ర మంత్రులకు ఇచ్చిన హామీని పరిశీలనదగిన రాష్ట్రపతి ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న హాఫిజ్ సాహెబ్‌కు చెలిగ్రాములు పంపినట్టు తెలుస్తున్నది;

పర్యటన కార్యక్రమాన్ని ముగించుకొని నేడు ఉదయమే రాజధానికి చేరుకొన్న ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి కూడా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కలుసుకొని సమాలోచనలు జరిపారు.

ముఖ్యమంత్రిని కలుసుకొన్న సుబ్బారెడ్డిని కలుసుకొన్నారు.

పత్రికలల్లో వెలువడిన వార్త నిజమైనట్లు. నిజంగానే హామీఇచ్చినట్లు ధృవపడే పట్లయితే రేపే ఢిల్లీకి వెళ్ళి కేంద్ర ప్రభుత్వంతో సమాలోచనలు జరుపడానికి సిద్ధపడుతున్నానని శ్రీ సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

హాఫిజ్ సాహెబ్ నుండి ఆయన అందిన టెలిగ్రామ్ నిగూఢార్థ అధికారపూర్వక

(మిగతా 6వ పేజీలో)

వెంటనే పత్రికా విలేకరులు వెళ్ళి శ్రీ

అలీసాబ్రీకి సిరిమావో లేఖ

కైరో, ఏప్రిల్ 25 (పి.టి.ఐ.)

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో. బండార నాయకే బ్రాసిన లేఖను ఇక్కడ ఈ అరాబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసాబ్రీకి అంద జేసినట్టు ఆయన కైరో పర్యటనపై వార్తలు సంపుతున్న విలేకరులు తెలిపారు.

శ్రీ అలీసాబ్రీ ప్రస్తుతం కైరోలో పర్యటిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

శ్రీమతి సిరిమావో పంపిన సందేశంలోని విషయాలను మాత్రం వెల్లడించలేదు.

ప్రస్తుత దురవస్థ కేళాం పర్యటనలోనే బర్మాను కూడా సందర్శించ వలసినదిగా కోరుతూ ఆనరల్ నెవిన్ పంపిన ఆహ్వానం కూడా శ్రీ అలీసాబ్రీకి అందినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం బర్మా సందర్శించ కూడదని శ్రీ అలీసాబ్రీ అన్నట్టు ఇక్కడకు చేరిన వార్తలద్వారా తెలుస్తున్నది.

ఈజిప్ట్ అధ్యక్ష మండలి సమావేశం

భారత-చైనా సరిహద్దు వివాదం విషయంపై పెకింగ్ నాయకులతో శ్రీ అలీసాబ్రీ జరిపిన సంప్రదింపుల వలితాలను ఇక్కడ రిపబ్లిక్ అధ్యక్షుడు ఇక్కడ సమీక్షించి గత రాత్రి ఇక్కడ సమావేశమైన అధ్యక్ష మండలి సమావేశానికి వారే అధ్యక్షత వహించారు.

శ్రీ అలీసాబ్రీ గౌరవార్థ సన్మానం చేసిన సందర్భాలలో చైనా ప్రధాని చౌఎన్-లై. తదతర నాయకులూ చేసిన ప్రకటనలవల్ల కొలంబో ప్రతిపాదనలపట్ల పెకింగ్ ప్రభుత్వం ఇంకా వ్యతిరిక్త వైఖరినే ప్రదర్శిస్తున్నట్టు కనిపిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా అంగీకరించనే లేదా?

అలీసాబ్రీ పర్యటన ముగింపు సందర్భంలో వెలువడినసంయుక్త ప్రకటన అనిశ్చిత ధోరణి

పెకింగ్, ఏప్రిల్ 25 (రాయిటర్)

భారత-చైనా ముఖాముఖి చర్చలకు దోహదం చేసేందుకై కొలంబో మహాపభరాజ్యాలు జరిపినకృషి శ్లాఘనీయమని శ్రీ అలీసాబ్రీ పర్యటన ముగింపు సందర్భంగా నేడు వెలువడిన సంయుక్త ప్రకటనలో చైనా వ్యక్తం చేసింది.

అంతర్జాతీయ సమస్యలపైన ఆసియా ఆఫ్రికా రాజ్యాలలోని పరిస్థితిపైన, ఐక్యఅరబ్ రిపబ్లిక్, చైనాల మధ్య సంబంధాలను పటుతరం చేసే విషయంపైన చర్చలు జరిపారు నిస్సంకోచంగాను, సామరస్య పూరిత వాతావరణంలోనూ ఈ చర్చలు కొనసాగినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు

చౌ-ఎన్-లైకి ఆహ్వానం

ఐక్యఅరబ్ రిపబ్లిక్ సందర్శించవలసిదనదని కోరుతూ అందచేసిన ఆహ్వానానికి చౌఎన్‌లై అంగీకరించినట్టు ఈప్రకటనలో పేర్కొన్నారు అయితే ఈపర్యటన తేదీని మాత్రం ప్రకటనలో పేర్కొనలేదు.

భారత-చైనాలు తమ సరిహద్దు సమస్యను పరస్పర సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ చైనా రెండు దేశాలు అంగీకరించినట్టు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

"ఆసియాఫ్రికా రాజ్యాల సమైక్యత ప్రపంచ శాంతి పరిరక్షణ దృష్ట్యా భారత చైనాలు తమ సరిహద్దు వివాదాన్ని శాంతి యుతంగా పరిష్కరించు కోవాలనే ఈ రెండు దేశాల అభిప్రాయం" అనికూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

రానున్నదే తుది సమావేశమని భుట్టో ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 25 (పి.టి.ఐ)

వచ్చే నెలలో న్యూఢిల్లీలో జరగనున్న కాశ్మీర్ చర్చల-ఆరవ సమావేశమే చిట్టచివరిదని ఇండియాకు పాకిస్తాన్ తెలియజేసిందని భుట్టో వేడిక్కడ విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

హఠాత్తుగా చర్చలు అంతం కావడం కాని, ఉభయదేశాల మధ్య విభేదాలు మరింతగా విషమించడం కాని పాకిస్తాన్ వాంఛితం కాకపోవడమే దానికికారణమని భుట్టో వివరించారు.

"సాధించిన ఫలితమేమీ లేనప్పటికీ ఉభయ ప్రతినిధివర్గాల చర్చలు ఉపయోగకరమే అని భుట్టో అన్నారు.

వాగ్వివాదంపులు జరగడం ఎల్లప్పుడూ మంచిదేనని అయన అన్నారు.

"అనిశ్చితావస్థ సంబంధం కల వివిధ కారణాల వల్ల" కాశ్మీర్ చర్చల ఆరవ సమావేశానికి పాకిస్తాన్ సమ్మతించినట్టు భుట్టో పేర్కొన్నారు.

రెండుదేశాలమధ్య కల విభేదాలను తొలగించడానికై ఉభయులకు శ్రేయోభిలాషులైన దేశాలు అత్యంత భక్తితో యత్నించగలవని మేము నిశ్చయిస్తున్నాము"అని బ్రిటన్ అమెరికాలకు సత్ఫలితాలు బహుశా దృష్టిలో ఉంచుకొని భుట్టో ప్రకటించారు.

ఆ రాజ్యాలవారు మధ్యవర్తిత్వం నెరపుతారని కాని, ఈ విషయమై

(మిగతా 6వ పేజీలో)

అలీసాబ్రీ హాంకాంగ్ చేరిక

హాంకాంగ్, ఏప్రిల్ 25 (పిటిఐ)

చైనా పర్యటన ముగించుకొని ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసాబ్రీ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు

బ్రూకారో ఫ్యాక్టరీపై అమెరికా బృందం నివేదిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (పి.టి.ఐ)

బ్రూకారో ఉక్కు కర్మాగారంపై అమెరికా సాంకేతిక నిపుణుల బృందం నివేదికను వాషింగ్టన్‌లో వచ్చే వారం విడుదల చేయవచ్చు.

జైలులో ఉన్న వ్యక్తి బయట దొంగసారా అమ్మినట్టు అభియోగం

(ఆంధ్రభూమి వర్తమానం)
హైదరాబాద్, ఏప్రిల్ 25

శాస్త్రాన్ని మరుగునపరచి తప్పుడు సాక్ష్యం ఇచ్చినందుకు ఎందుకు ప్రాసిక్యూట్ చేయరాదో సమాధానం చెప్పవలసినదిగా నగర మెజిస్ట్రేట్ ఒక హెడ్ కానిస్టేబుల్ ని సంజాయిషీ కోరారు.

ఒక కేసులో ఒక హెడ్ కానిస్టేబుల్ పంచనామా తయారుచేసి "లాలా అనే ఒక వ్యక్తి "ఆరోజు" దొంగసారా విక్రయిస్తున్నాడ"ని తప్పుడు సాక్ష్యం చెప్పాడు. నిజానికి "ఆ రోజు" లాలా అనే వ్యక్తి జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

భారతశిక్షాస్మృతి 193 సెక్షన్ కింద సంజాయిషీ చెప్పవలసిందిగా తప్పుడు సాక్ష్యం ఇచ్చినసేరానికి ఎందుకు ప్రాసిక్యూట్ చేయరాదో సంజాయిషీ చెప్పుకొన వలసినదని ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ మయాసింఖాన్‌కు అరవనగర్ మెజిస్ట్రేట్ శ్రీ ఎ రామారావాయణ రెడ్డి కేసు బోనాసోటీసు"జారీచేశారు

గత అక్టోబర్ 18 వాడు లాలా అనే వ్యక్తి దగ్గర దొంగసారా పట్టుబడిందని పోలీసులు చేసిన ఆరోపించారు, ముషీరాబాద్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ యాసిఖాన్ పంచనామా సిద్ధచేశాడు పంచనామాపైన మరో ఇద్దరికి చెందిన వారు సంతకాలు చేశారు

నరసయ్య అనే మరో హెడ్ కానిస్టేబుల్ కూడా అక్కడ ఉన్నాడని కూడా పంచనామాలో ఉంది.

గత డిసెంబరు 28వాడు నిందితుణ్ని సారా సీసాలను ఎక్సైజ్ అధికారులకు పంపడం జరిగింది. ఎక్సైజ్ అధికారులు మూడు నమూనాల తరువాత చార్జ్ షీటు దాఖలు చేశారు

శ్రీ నరసయ్య వాఖ్యాలమీద సాక్ష్యం చెప్పినప్పుడు అక్కడ లేనని, పంచనామాతను ఉత్తరువులో పేర్కొన్నారు.

నిందితుడు సారా అమ్ముతూండగా తాను స్వయంగా చూశానని యాసిన్ ఖాన్ తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు

నిందితునికి గత సెప్టెంబరు 27 తేదీన నెలరోజులు కఠిన శిక్ష ఇచ్చి రోజు విధించిందని, గత అక్టోబరు 18న అతన్ని సికిందరాబాదు జైలు నుండి విడుదల చేయడం జరిగిందని, సాక్ష్యాన్ని పరిశీలించగా యాసిన్ ఖాను తప్పుడు పంచనామా తయారు చేశాడన్నది స్పష్టంగా రుజువైనదని, జైలులో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి నిర్బంధ కాలంలోనే బయట సారా అమ్ముతున్నాడనటం కేవలం అభూత కల్పనేనని మేజిస్ట్రేట్ సంతకం చేయలేదని చెప్పారు.

నిందితుడు సారా అమ్ముతూండగా తాను స్వయంగా చూశానని యాసిన్ ఖాన్ తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు

నిందితునికి గత సెప్టెంబరు 27 తేదీన నెలరోజులు కఠిన శిక్ష ఇచ్చి రోజు విధించిందని, గత అక్టోబరు 18న అతన్ని సికిందరాబాదు జైలు నుండి విడుదల చేయడం జరిగిందని, సాక్ష్యాన్ని పరిశీలించగా యాసిన్ ఖాను తప్పుడు పంచనామా తయారు చేశాడన్నది స్పష్టంగా రుజువైనదని, జైలులో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి నిర్బంధ కాలంలోనే బయట సారా అమ్ముతున్నాడనటం కేవలం అభూత కల్పనేనని మేజిస్ట్రేట్

సిగరెట్ కాల్చే మీకు మా ధన్యవాదాలు

నాణ్యత గలదనీ, స్వదేశీ వస్తువనే అభిమానంతోనూ మీరు మా సిగరెట్ కాల్చడం ప్రారంభించారు. ఎంత ఒత్తిడి కలిగినా, ఎందరు నిరుత్సాహపరచినా, గర్వంతోనూ, స్థిర నిశ్చయంతోనూ మా సిగరెట్టునే సదా వాడుతూ వచ్చారు.

కృత్రిమ ప్రచారానికి మీరు వశులు కాలేదు. మన దేశంలోనే తయారయి, విదేశాలవని అపోహ కలిగించే సిగరెట్లు, ఖరీదు హెచ్చు అయినంత మాత్రాన శ్రేష్ఠమైనవి కానక్కర్లేదని మీరు గ్రహించారు. అంతే కాదు, మన దేశంలోనే నాణ్యమైన సిగరెట్లు ఉత్పత్తి చేయడానికి గల సాధన సంపత్తి — మనుషులు, ధనం, వస్తు సామగ్రులు మనకు వున్నవని తెలుసుకోగలిగారు. ఈ స్వదేశీ సిగరెట్ల మూలంగా, మనకు ఎంతో ముఖ్యమైన విదేశ మారకం పొదుపు అవుతుందని కూడా మీరు గ్రహించారు.

ఆదర్శప్రాయులైన మీ మీదా, నానాటికి మిమ్ము అనుసరించేవారి మీదా శైశవావస్థలో వున్న స్వదేశీ సిగరెట్ పరిశ్రమ భవిష్యత్తు ఆధారపడుతుంది.

మీకు మరింత బాగా సేవ చేసి, స్వదేశీ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేటందుకు మేము బద్ధకంకణులమై వున్నాము.

Panama 20 CIGARETTES

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రయివేట్ లి. బొంబాయి-56.

భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT.61 TEL. Greens' Advtg.

పంచాంగం

మంగళవారం

8-5-1962

శ్రీ శుభకృతు సం॥ర వైశాఖ శుద్ధ పంచమి రాత్రి 2-45 వరకు, ఆరుద్ర సాయింత్రం 6-24 వరకూ వర్జ్యంలేదు.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు మార్పులుండవు. ప్రత్తి నూలు మంది, నూనె దినుసులు నిలకడ, పసుపు వెల్లం తేజి, ధాన్యాలు అవరాలు కొద్ది చురుకుదల.

రైతులకు :- ధాన్యాలు, పసుపులు కొనుటకు మంచిది కాదు. మిగత పనులకు అనుకూలము.

మంచి చెడ్డలు :- వదిమందితో సహకరించి చేసేపనులకు, డబ్బు లావాదేవీలకు, పరుకులు అమ్ముటకు, దావాలు దాఖలు చేయుటకు, రిజిస్ట్రేషన్‌లకు, గవర్నమెంటు ఆఫీసు పనులకు, విద్యా వ్యాసంగాలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు :- 3-8-9.

ఆంధ్రభూమి

అభ్యుదయ పరంపర

మొన్న ఆదివారంనాటి ప్రకటనతో కేంద్ర మంత్రివర్గ సంఖ్య యాభైదాకా పెరిగిందంటే అత్యధిక మనుకోకూడదు, ఆశ్చర్యపడకూడదు. రాష్ట్రాలలోనే ముప్పయిమంది, వలభై అయిదుగురూ దాకా మంత్రులున్నప్పుడు, కేంద్రంలో యాభై మంది విజ్ఞానికి తక్కువ సంఖ్యగా భావించాలి ఇంకా పెంచినా పరవాలేదుగాని, ప్రధాని నెహ్రూ ప్రస్తుతాని కింతటితో చాలిస్తారని అభిజ్ఞులంటున్నారు.

తన మంత్రులను ఒకేసారి కాక మూడుసార్లు జట్టుగా ప్రధాని ఎన్నుకున్నారు. కొత్త రాష్ట్రపతి పదవీ స్వీకరణకు ముందే మంత్రుల నియామకం పూర్తయింది. అయితే నెహ్రూ ఆంతరంగిక సలహాదారులలో డాక్టర్ రాధాకృష్ణన్ ముఖ్యులు గనుక, ఆయనతో సంప్రదింపులు లేకుండా నియామకాలు జరిగిఉండవు. శ్రీ టి.టి. కృష్ణమాచారి గనుక మనస్సు మార్చుకుంటే, ఆయనకు పీఠం ఖాళీగానే ఉంచబడిందట. మనరాష్ట్రంలో శ్రీ సంజీవయ్య గారి కొరకూ, అక్కడ టి.టి.కె. కొరకూ పీఠాలు సిద్ధం చేయబడినా వారు వాటిని అలంకరించడం లేదు. అయితే, యిక్కడ దామోదరం వారి ఆలోచన లెట్లున్నా, అక్కడ టి.టి.కె. గారు త్వరలోనే చేరడం తథ్యమని తెలుస్తున్నది. లోగడ కృష్ణమీనన్ వలె పోర్టు ఫోలియోలేని మంత్రిగా కొన్నాళ్లు ఉంటాడట. తరువాత అటునుండి నరుక్కురమ్మన్నారు పెద్దలు అనే సామెత ఉండనే ఉంది.

కొత్తవారిలో యిద్దరు, ఆంధ్రులకు ఉపమంత్రి పదవులు లభించాయి. ఒకరు రాజమండ్రినుండి ఎన్నికైన డాక్టరు డి. యస్. రాజుగారు. రెండవవారు ఒరిస్సాలోని జయపురం నుండి ఎన్నికైన శ్రీరాచకొండ జగన్నాథరావుగారు. ఉభయులూ నడిమివయస్కులు. రాజకీయాలలో వయస్సు కొలమానం ప్రకారం యువకులు. ఇద్దరూ ప్రతిభావంతులు, ఉన్నత విద్యావంతులు తమ నియోజక వర్గాలలో బహుళమైన ప్రజాదరణను చూరగొనడమే కాక ఢిల్లీ పార్లమెంటువర్గాలలో కూడా మంచి పేరు తెచ్చుకున్నవారు. మొన్నటి ఎన్నికలలో శ్రీ డి. యస్. రాజుగారు మొదట పోటీ చేయడలుచుకోలేదు సంజీవరెడ్డిగారి బలవంతంమీద పోటీచేసి ప్రజాసహకారంతో నెగ్గారు. స్వరాష్ట్రంనుండికాక, ఒరిస్సా నుండి స్వీయప్రతిభవల్ల ఉన్నతికివచ్చిన రాష్ట్రీత [illegible] శ్రీ అన్నాదురావుగారు. (ఒరిస్సామంత్రివర్గంలో మరొక ఆంధ్రులు శ్రీ పి. జగన్నాథరావుగారు ఉన్నారు. వీరి నియామకంతో కేంద్రంలో అయిదుగురు ఉపమంత్రులు. ఒక స్టేట్‌మంత్రి ఒక క్యాబినెట్‌మంత్రి - ఆంధ్రులు అక్కడ మనకు సరియైన ప్రాతినిధ్యం లేదని యింక అనలేము.

పెరుగుదల అభ్యుదయానికి చిహ్నం కాదని అనలేము ప్రతి రాష్ట్రంలోనూ మంత్రుల సంఖ్య పెరిగింది; కేంద్రంలో కూడా పెరిగింది ఉద్యోగుల సంఖ్య సరే క్షణక్షణ ప్రవర్ధమానంగా ఉంది. ఇంకొక సంతోషకరవార్త. పరిపాలనా యంత్రాంగాన్ని యింకా పటిష్టం చేయడమే లాగో సూచిస్తూ నివేదిక తయారు చేయవలసిందిగా కేంద్రం శ్రీ వి. టి [టి టి కాదు] కృష్ణమాచారిగారిని లోగడ కోరిందట ఆ నివేదిక త్వరలోనే చెలువడనున్నది. అందులో శ్రీ ఆచారిగారు చేసిన పర్యముఖసూచన, ఏ టేటా తీసుకునే ఐ. ఏ. ఎస్ ఆఫీసర్ల సంఖ్యను యింకా పెంచనుసడం ఏ టేటా డెప్టై — యెనభై వరకూ ఐ. ఏ. ఎస్ ఆఫీసర్లను ప్రస్తుతం రిక్రూటు చేస్తున్నారు. అది చాలదనీ, కనీసం ఏడాదికి వందమంది ఐ. ఏ ఎస్. వారినైనా సృష్టించకపోతే పరిపాలన కుంటుపడుతుందనీ వి టి కె గారు గట్టిగా వ్రాశారట, కేంద్రం ఆయన సూచనను తప్పకండా ఆచరణలో పెడుతుంది.

తామరతంపరగా ముందు మంత్రుల సంఖ్య పెంచడం అవసరంగా బట్టి పెంచుతున్నారు. ఘంట్రులకు ఆఫీసర్లుండాలి కాబట్టి వారి సంఖ్యా ఉదారంగా పెంచుతున్నారు. అటుతరువాత అడుగు మెట్టువరకూ వివిధ శ్రేణుల ఉద్యోగుల సంఖ్య అదేస్థాయిలో పెరుగుతుంది. సోషలిస్టు సమాజం, శ్రేయోరాజ్యం అన్నాక, ఆ మాత్రం పెరుగుదలను అత్యవసరంగా భావించి, అదనపు ఖర్చు నిమిత్తం ప్రజలు సంతోషంగా అదనపు పన్నులు చెల్లించాలిగాని. లేనిపోని కుశంకలు పెట్టుకుని, ప్రభుత్వ నిర్వహణకు నిజంగా యింత మంది అవసరమా అని ప్రశ్నలు వేయకూడదు.

పాకిస్తాన్ శృంగభంగం

కాశ్మీర్ సమస్యను అర్థాంతరంగా చర్చించడానికి సమావేశమైన భద్రతాసంఘం ఉభయపక్షాల వాదనలూ విని, అటుపిమ్మట ఏమిచెయ్యాలో తోచక చర్చను నిరవధికంగా వాయిదా వేసింది.

పాకిస్తాన్ తెచ్చిన ఒత్తిడికి మొహమాటపడి భద్రతా సంఘంసమావేశమయిందిగాని చర్చ నిష్ప్రయోజనంగా ముగిసింది సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్‌గారు పాతపాటనే పాడారు. కృష్ణమీనన్ స్పష్టమైనఘాటైన జవాబు చెప్పారు.

పాకిస్తాన్ ఆశయం నెరవేరలేదు. గోవా ఉదంతంతో ఇండియాను అపార్థం చేసుకున్న బ్రిటన్, అమెరికాలు యీసారి పాకిస్తాన్‌కు పూర్తి మద్దతునిచ్చి ఇండియాను రచ్చకీడుస్తాయని అయూబ్ ఖాన్ వేసుకున్న అంచనా తప్పిపోయింది. కాశ్మీర్ రగడ వినిపినిభద్రతాసంఘంవిసుగెత్తిపోయింది. పైగా, బ్రిటన్ అమెరికాలను బెదిరించడాని కన్నట్లు పాకిస్తాన్ కొత్తగా [illegible] చైనాతో చేస్తున్న చెలిమి, కుదుర్చుకుంటున్న ఒడంబడికలు వాళ్ళకు చిరాకు కలిగించాయి గాని బెదిరించ లేకపోయాయి.

ఎంత గడుసైన అవకాశవాదానికైనా ఒక అవధి ఉంటుంది, అతి గడుసుతనాన్ని ప్రదర్శించిన పాకిస్తాన్, చైనాతో చేస్తున్న చెలిమి మున్ముందు ఎటువంటి ప్రమాదాలకు దారితీయగలదో బ్రిటన్ అమెరికాలు కొంతవరకూ గ్రహించాయిగాని. పూర్తిగా గ్రహించి, పాకిస్తాన్ ఆడుతున్న కపటనాటకాన్ని సమగ్రంగా వివరించవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది సమితిలో కృష్ణమీనన్ ఘాటుగా ప్రసంగించడంతో చాలదు. రజువుసాక్షులతో ఆయా ప్రభుత్వాలకు యదార్థాన్ని నచ్చచెప్పడమేకాక, అక్కడి పత్రికలకూ ప్రజలకూ బహాటంగా ప్రచార సాహిత్యాన్ని అందజేయవలసి ఉంది.

విదేశాలలో మన దౌత్య కార్యాలయాల ప్రచారశాఖలు సరిగ్గా పనిచేయడం లేదనే ఫిర్యాదు ఎందరెందరో చేశారు కాశ్మీర్ విషయంలో మన విదానాన్ని అపార్థంచేసుకునేందుకు తావులేని రీతిలో యదార్థమేమిటో అక్కడి పత్రికలకూ ప్రజలకూ నచ్చచెప్పే కృషి ఎంతో మన ప్రచారశాఖలు చేయవలసి ఉంది. జనత ప్రచారంలో పాకిస్తాన్ నెగ్గుతూంటే నిజాన్ని వివరించడంలో మనం శ్రద్ధచూపడంలేదు.

తారాపూర్ అణుశక్తి కేంద్రంలో విదేశ శాస్త్రజ్ఞులకు శిక్షణ

న్యూఢిల్లీ, మే 7

పశ్చిమకోస్తాలో తారాపూర్ వద్ద నిర్మింపనున్న విద్యుత్ అణుశక్తి కేంద్రంలో ఇతరదేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందని దేశాలనుంచి వచ్చే శాస్త్రవేత్తలకు కూడా శిక్షణ సౌకర్యాలను కల్పించాలని భారత ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

ఈ విషయాన్ని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ విభూతిమిశ్రా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ అణుశక్తి కేంద్ర నిర్మాణం నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరానికి పూర్తికావచ్చు.

రష్యాలో యథేచ్ఛగా పర్యటించే సౌకర్యం

భారతరాయబారికి ఉనట్టు లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మే 7

మాస్కోలోని భారత రాయబారి రష్యాలో ఏ ప్రదేశానికైనా స్వేచ్ఛగా వెళ్ళవచ్చని, ఆయనకు ఎట్టి ఆటంకాలూ లేవని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

విదేశాల ప్రతినిధులపై సోవియట్ యూనియన్ విధించే ఆంక్షలు సోవియట్ ప్రభుత్వం సోషలిస్టు దేశాలుగా పేర్కొంటున్న వాటికికూడా అన్వయించబడుతున్నాయని శ్రీ హెచ్. వి. కామత్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ అందరు రాయబారులకు సంబంధించి సోవియట్ యూనియన్ నిబంధనలను రూపొందించిందని ఇవి సోషలిస్టు దేశాలకు కూడా అన్వయించబడుతున్న వాటేనా అనే విషయం తాము సర్దారణగా చెప్పజాలనని భారతరాయబారి మాత్రం ఎట్టి ఇబ్బందులనూ ఎదుర్కోడంలేదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

విద్యుచ్ఛక్తి కొరతవలన కిరసనాయిలు దీపాలు

తాడేపల్లి గూడెంవాసుల యిబ్బంది

తాడేపల్లిగూడెం, మే 7

విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గిపోయినందున గ్రామవాసులందరూ చాలా యిబ్బంది పడుతున్నారు. ట్యూబులైట్లు పనిచేయటంలేదు. మామూలు దీపాల కాంతికూడా బాగా తక్కువగా వుంటోంది. చాలామంది కుటుంబాలవారు విధిలేక తిరిగి కిరసనాయిలు దీపాలు వాడుతున్నారు. విద్యుచ్ఛక్తి [illegible] (స్వ. వి.)

రైతులోకం

తొలకరికి ముందు జరిపే సన్నాహాలు

మండు టెండలకు మే నెలనే చెప్పుకోవాలి. అయినా పచ్చని పంట పొలాలు కావాలంటే పనులలో పాలుమాలిక పనికి రాదు. కష్టేఫలే అన్నారు.

దంపవరి పొలాలకు సత్తువ

ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారమని ప్రసిద్ధి అట్టి ధాన్యపు పంటకు రైతులు ఆయత్తమయ్యే సమయమిది. మడిబీడ, రైతుబీడ అన్నారు. సామాన్యంగా 17 బస్తాల ధాన్యం, 2 1/2 బండ్ల గడ్డి ఇచ్చే ఎకరం పొలం 26 పౌనుల నత్రజని 16 పౌనుల పాస్ఫోరస్ పెంటాక్సైడ్, 28 పౌనుల పొటాషు తీసుకుంటుంది. దంపవరులకు పశువుల ఎరువుకంటె పచ్చి రొట్టయే శ్రేష్ఠము.

అయితే పచ్చి ఎరువు వేయు నేలలో జలనిర్గమనము బాగా వుండాలి. పచ్చి ఎరువు నేలలో చీకునవుడు కొన్ని హానికరములైన ద్రవ్యములుత్పన్న మవుతాయి. కనుక రొట్ట బాగా చీకి దాని వల్ల పుట్టిన హానికరములగు ద్రవ్యములు వడిసి లేక నశించి పోయిన పిమ్మటనే అనగా పచ్చి ఎరువు వేసిన వారం రోజుల పిమ్మటనే విత్తడం లేక నాటడం మంచిది

వరి లేలకు నూనె పిట్టులు ఎముకల పొడి ఊరపెంట కూడ మంచివే నూనె పిట్టులలో వేరు సెనగపిండి శ్రేష్ఠమైనది దీనిని పచ్చిరొట్ట, పశువుల ఎరువుతో కలిపి వాడుట మంచిది. ఊరపెంటలో సేంద్రియ పదార్థము; నత్రజని హెచ్చుగా వుంటాయి. బూడిద కూడా వుండడంవల్ల పొటాషులోపంగల నేలలకు మంచిది. సున్నం కూడ హెచ్చుగా వుంటుంది కాబట్టి ఆ లోపము గల నేలలకు మేలు చేస్తుంది. పంచదార ఫ్యాక్టరీలలో మిగిలే పాళద్రవము చౌటి నేలలకు మంచిది. దీనిని దమ్ము చేయుటకు ఒక నెల ముందే వాడాలి. ఎకరానికి ఒకటన్ను చాలు. వేసిన వెంటనే పైరు నాటకూడదు. ఈ పాళద్రవం వల్ల నేలలో కొన్ని సూక్ష్మజీవులు వృద్ధి పొంది చౌటి నేలల కెంతో మేలుకలుగును. ఎరువు పెట్టిన పొలం ఏలుబడి అయిన కోడలు అన్నారు పెద్దలు.

వరినారు పెంచుట

వరినారు పెంచుటకై గింజలనుబాగా చెరిగి పొట్టు గింజలు తేలిక గింజలు లేకుండా చూచి విత్తాలి. 4 1/2 కుంచముల విత్తులకు 1 పౌన్సు చొప్పున అగ్రోసాన్ జి. అను మందు బాగా కలిపి వారుపోస్తే వరిపైరుకు మొదలు చీకు తెగులు పట్టకుండా తొలకరించి మొలకకు తగినంత వర్షం కురిసిన పిమ్మట తొలి పదునునే చల్లినవారు చురుకుగా ఎదుగుతుంది. నారు బలిష్టత తగ్గకుండా ఎంత ఒత్తుగా చల్లవచ్చో అంత ఒత్తుగా మాత్రమే చల్లాలి-ముదుగు విత్తులను కొంచెం హెచ్చుగా. సన్నవిత్తులను కొంచెం తక్కువగా చల్లాలి. మడిలో ఎరువువేసి బాగా పెంచిన నారు హెచ్చువంట ఇసుంది. మొక్కలు నాలుగైదు అంగుళము లెదుగువరకూ అప్పుడప్పుడు నీరుపెట్టి తీసివేస్తూరావాలి తరువాత నారు తీసేవరకూ వల్సూరా నీరు కట్టి వుంచాలి కాని ఆనీటిని తరుచు మారుస్తూ వుండాలి.

మొక్కజొన్న పైరు

పునాస పంటకారులో పెటబడు మేలురకపు మొక్కజొన్న పైరువల్ల మంచి పంట పొందాలంటే మే నెల నాల్గవ వారంలో విత్తడం మంచిదనీ, ఇందువల్ల కాండము దొలుపు పురుగు బాధ వుండదనీ. పైరు కూడా వడిపోదని కరీంనగర్ మొక్కజొన్న పరిశోధనా కేంద్రములో జరుపబడ్డ ప్రయోగాల వల్ల తెలియ వచ్చింది. ఆంధ్రప్రాంతమునకు దక్కన్ సంకర మొక్కజొన్న అను కొత్తరకం శ్రేష్ఠమైనది. ఇది 100 లేక 110 రోజులకు పంటకు వచ్చును. ఈ రకమునకు తెగుళ్ళంతగా పట్టవు. ఎకరానకు 4.000 పౌనుల వరకు పంట వుంటుంది. విత్తనం కూడా తక్కువే పడుతుంది. పొత్తులను విరిచే సమయానికి కూడా మొక్కలు పచ్చగా వుండి పశువులకు దేశవాళి రకములకన్న మంచిఆహారం నివ్వగలదు. దక్కన్ సంకర మొక్కజొన్న రకం విత్తనాలను ఆంధ్రలో శ్రీజగన్ మోహన రెడ్డి, మేడపల్లి, కరీంనగర్ జిల్లా చిరునామాకు వ్రాసి తెప్పించు కోవచ్చు. ఎకరం లేక 2 ఏకరాలకు సరిపడు విత్తనాలు నీలు చేసిన 12 పౌనులసంచులు 24 పౌనుల సంచులుగా అమ్మబడును.

చెరకు తోటలలో

చెరకుపైరు ప్రారంభదశలలో కలుపు మొక్కలు లేకుండా చెయడం అవసరం మెట్ట ప్రాంతాలలో తొళ్ళకతో త్రవ్వితే కలుపు పోవడమేగాక నేలలో తేమ ఎక్కువ కాలం నిలుస్తుంది. పిలకల మొదళ్ళను మట్టితో కప్పడంవల్ల మొవ్వు చచ్చుతెగులు నిరోధించుట కవకాశం కలుగుతుంది. నీరు చాళ్ళలో పారించి నిదానంగా తడపాలి వేసిన ఎరువులను పైరు సరిగా తీసుకొనుటకు తగు మాత్రం నీరు తోటలో పారించడం అవసరం వర్షాలు ఆరంభమగు [illegible] (స్వ. వి.)

తొలకరి తోటలు

వేసవిజల్లులకు నేల పనునుకుదురగానే తరుణంలో దున్నాలి. మొవ్వుకుళ్ళు తెగులును నిరోధించుటకై తొలకరి ఆరంభమున 1 శాతం బోర్డో మిశ్రమం చల్లాలి. దయ్యపు పురుగును వారించుటకు 5 శాతం బి. హెచ్. సి. ని సమభాగం బూడిదలో కలిపి మొవ్వులో పెట్టవలె పెంటకుప్పలపై కొమ్ము పురుగు కనిపిస్తే 0.01 శాతం బి హెచ్. సి. చల్లిని వారించాలి.

కొబ్బరి తోటలకు గ్రైరి సిడియా అనువైన పచ్చిరొట్ట ఎరువు. దీనిని పశువులు మేయవు నాటిన మూడవ సంవత్సరం నుంచి పచ్చి ఎరువు లభిస్తుంది దీనిని కొమ్ములు నాటి పెంచవచ్చు: ఈ మే నెలలో కొమ్ములను పాదులలో నాటి నీరు పెట్టాలి. తొలకరి వానలకు ముందుగానే నాటాలి.

కర్బూజా పంట

ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతమున బాదామి రెండు వేల ఎకరాలలో కర్బూజా పండించబడుతున్నది. కర్బూజా తీగెకు బంకతెగులువట్టి కాండమునందలి రసమును పీల్చితే కాపు తగ్గుతుంది. దీనికి తిరిగెస్ 0.1 శాతంగాని హెచ్. ఇ. టి. పి. ఒక శాతంగాని పిచికారీ చేయాలి. జీడిమామిడి తెగులు బయిలెదేరు, పండ్లను తొలిచి వేస్తూంటే ఎండ్రిన్ 0.03 శాతం పిచికారీ చేయాలి.

జీడిమామిడి చెట్లు

జీడిమామిడిచెట్లు విరివిగా నాటివెంచాలి. వానలు పడుటకుముందు గోతికి రెండుచొప్పున విత్తనాలు నాటాలి. మొక్కలు నాటడం కంటే విత్తనాలు నాటడం మంచిది. మొక్కకు మొక్కకు 20 అడుగుల దూరం వుండేట్టు. 1 1/2 అడుగుల లోతున గోతులు త్రవ్వాలి. గోతిలో దోసెడు బూడిద, అరతట్ట కంపోస్టువేసి త్రవ్వినమట్టిని తిరిగి నింపాలి. జీడిమామిడి మొండి రకపు మొక్క ఇనుక గరువులలో పెరుగుతుంది. నీటి ఎద్దడికి తట్టుకుంటుంది. ఇది నీటి వేగంవల్ల కలిగే నెలకోతను ఆపుతుంది. తగిన పలహారాలు మొక్కలు. గింజలు బావట్ల వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుంచి పొందవచ్చు

మల్లె మొక్కలు

మల్లె మొక్కలకు మొగ్గ పురుగు పడి పూత రాలిపోతూ వుంటే ఎండ్రిన్ అను మందును మైకావు అను మందుతో కలిపి చల్లుట మంచిది. 4 గ్యాలనుల నీళ్ళలో 1 పౌన్సు ఎండ్రిన్, 2 పౌన్సుల మైకావు కలిపి చల్లవచ్చు. ఎకరం తోటకు 8 పౌన్సుల ఎండ్రిన్, 1 పౌను మైకావు పట్టవచ్చు. ఇలా చల్లినవారానికి పూలు రాలడం నిలిచి మొక్కలు బాగా పెరిగి ఎక్కువ పూత పట్టుతుంది. వది రూపాయల ఖర్చుతో 300 రూపాల ఆదాయం పొందవచ్చు.

(ఆ. సి. ఎ. ఆర్.)

విశ్వవన్య జీవనిధికై అమెరికా అభ్యర్థన

లండన్, మే 6

విశ్వవన్య జీవనిధి కోసం అమెరికా చేసే అభ్యర్థన జూన్ 7వ తారీఖున యేర్పాటు అయ్యేది. డ్యూక్ ఆఫ్ ఎడింబరో ప్రధాన పక్షంగా ఉండే అయిన డిన్నర్ పార్టీలో ప్రారంభిస్తారు ఏడర్లాండ్స్‌కు చెందిన బెర్న్ హార్డ్ రాకుమారుడు యీ నిధికి అధ్యక్షుడు. చెయిర్మన్‌గా పని చేస్తాడు.

మ్యూనిచ్ వైద్య వస్తు ప్రదర్శన (ఫ్రిడ్జ్‌వాల్)

మ్యూనిచ్ (జాడ్) :- ఆధునిక వైద్యం ఉరకలు, పరుగులతో అభివృద్ధి చెందుతూనేఉంది. వైద్య చికిత్సలో అత్యధునాతన పరికరాలు వాడకం లోనికి వచ్చాయి. అట్టి సర్వపరికర సమన్వితమైన ఆసుపత్రికొకదాని నిర్మాణానికి ఇటీవల మ్యూనిచ్ నగరంలో శంకుస్థాపన జరిగింది. భవన నిర్మాణం పూర్తికావడానికి పదేళ్లు పడుతుంది. ఈ చికిత్సా కేంద్రనిర్మాణంలో నేటి వైద్యరంగంలోని క్రొత్తపద్ధతులున్నూ పరిక్రొత్త ఇంజనీరింగు విధానాలున్నూ అచరిస్తారు. ఆసుపత్రి పనిచేయడానికి ప్రారంభించిన నాటినుండి అది వైద్య విద్యార్థులకు శిక్షణ గరపడానికి ఉపయోగిస్తారు దీనిని వైద్య శిక్షణాసుపత్రిగా రూపొందించడం వల్ల కొన్ని ఆటోమేటిక్ పరికరాల్ని ఉపయోగంలోనికి తేవడానికి వీలువడలేదు.

మ్యూనిచ్‌ల్ నిర్మింపబోయే ఆసుపత్రి సమోనా నొకదానిని ఇటీవల ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఆసుపత్రి ఎలా పనిచేస్తుందో. ఏవి పరికరం ఎందుకుఎలా ఉపయోగిస్తారో. వివరించారు. 1965లో జరివానగరంలో డాక్టర్ మాక్స్‌ఫోరెక్ స్థాపించిన అంతర్జాతీయ కేంద్ర చికిత్సా సమితి ఆధ్వర్యమున ఈ ప్రత్యేక ప్రదర్శన జరిగింది. లండను నగరంలో కూడా ఈ ప్రదర్శనమను ఏర్పాటు చేస్తారు

ఈ ఆసుపత్రి నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఆసుపత్రిలో ఒక భాగం దేనికది ఊడదీసి మరల అవల్సిస్తే శీఘ్రంగా కూర్చవచ్చును ఆ పదలు సంకలించి నప్పుడునూ. అత్యవసర పరిస్థితులలోనూ క్రొత్త ఆసుపత్రి భాగాన్ని కూర్చి పని ప్రారంభించవచ్చును. ప్రతి రోగి ఎల్లప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉంటాడు. ఇందుకుగాను ప్రత్యేక ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగిస్తారు. రోగి అవయవాలకి విద్యుదయస్కాంతాల్ని తగిలించి హృదయస్పందనము. ఉష్ణోగ్రత ఇత్యాది వివరాలు ఎలక్ట్రానిక్ పరికరం ద్వారా దురాన్ని ఉన్న డాక్టర్లు తెలుసుకుంటారు చికిత్సకు అవసరమయ్యే ఈ సమాచారాన్నంతటిని శేవు మీద రికార్డు అవుతుంది. ఇట్లు సేకరించబడిన వివరాలు ఉండవలసిన దానికంటె భిన్నంగా ఉంటే దాని అంతట అదే ప్రోగించి వెంటనే డాక్టరు గాని నర్సుగాని అరోగినిచూచే లాగు చేస్తాయి. ఈవద్దతులు ఖర్చులేనిదియని నిపుణుల అభిప్రాయము. కేంద్ర పర్యవేక్షణ మందిరంలో ఎల్లప్పుడు డాక్టర్లు. నర్సులూ ఉంటారు. వారు రోగులపరిస్థితులను టెలివిజన్ తెరమీద గమనిస్తూనే ఉంటారు. ఎలక్ట్రానిక్ పరికరాలు రికార్డువేసిన వివరాలనుకూడ వీరు అప్పుడప్పుడు పరికిస్తారు. వైద్య రంగంలో నేడు సాధించిన యాంత్రిక దక్షతల వలన మరోవిధంగా శాస్త్రవారానికి పాటులేకుండా ప్రమాద పరిస్థితుల్లో ఉన్న రోగులకు శ్రద్ధగా చూడ్డానికి వైద్యులకు వీలు కలిగింది.

రోగ నివారణకి నేటి వైద్యులిచ్చు మరొక వరప్రసాదము ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరము "ఎలక్ట్రానిక్ డయాగ్నస్టిక్ కంప్యూటర్" ఇది విద్యుత్ సహాయంతో పనిచేసే కృత్రిమ మేదడు. మానవ ప్రమేయం లేకుండ ఆలోచించి పెడుతుంది, సాధారణంగా మానవులకు సంభవించే రోగ లక్షణాలు ఇందు నిక్షిప్తమై ఉంటాయి. ఈ పరికరంయొక్క తెరమీద "మీకు తల నొప్పిగా ఉందా"? వంటి ప్రశ్న కనుపించగానే రోగి "ఔను" "లేదు" "ఎక్కువగా" "కొద్దిగా" అను మాటల్లో ఒకదానిని నొక్కుతారు. ఈ ప్రశ్న సమాధానం బట్టి పరికరం పని చేసే త్రుటి రోగ నిర్ణయం చేసి చెప్పతుంది. ఇది పరిగా ఉందో లేదో చూడ్డానికి ప్రశ్నకనే ఉన్న "ఎలక్ట్రానిక్ కోలేగ్" రోగిని మరికొన్ని ప్రశ్నలు వేసి నిర్ధారణ చేస్తాడు. రక్తపరీక్ష, మూత్రపరీక్ష వంటివి కూడ యంత్రాల సహాయంతో నిముషాలమీద చేయవచ్చును.

భవిష్యత్తులో ఆసుపత్రి పడకనిర్మాణంలో కూడా క్రొత్తదనం ఉంది. పడకల్ని క్షణంలో స్నానం చేసే తొట్టెగాని. అపరేషన్ చేసే టేబిల్ గాని, వీలిచాసీ (బెడ్ పేన్)గా గానీ మార్చవచ్చును. ఈ ఏర్పాట్లవల్ల ప్రమాద పరిస్థితులో వున్న రోగిని దూరాన్ని ఉన్న ఆయా ప్రత్యేక స్థలాలకు తీసుకొనిపోవ్ల నవసరం లేదు. ఇకమీదట ఆసుపత్రుల్లో దుప్పట్లు, తువాళ్లు, కప్పులు. గిన్నెలు, ఒకసారి ఉపయోగించి కాల్చివేస్తారు. కడగడం, ఉతకడం కంటే కాల్చివేయడమేపరికుశ్రేష్ఠంగా ఉంటుంది. నేటి ప్లాస్టిక్ పరిశ్రమ ఈ వస్తువులన్నిటినీ చాలా తేలికగా లభింపచేయడంవల్ల వాడిన పాత్రాది సామగ్రిని కాల్చి వేయడమే మంచిది. ముందుముందు ఆసుపత్రుల్లో ప్రత్యేక వంటగదులు ఉండవు. రోగికి పథ్యాహారం తనపడక ప్రక్కనే ఉన్న డబ్బాలోఉంటుంది. నర్సుదాన్ని కాస్త వేడచేసి ఆ రోగికి ప్లాస్టిక్ పాత్రలో అందిస్తుంది. రోగి ఆహారాన్ని సేవించ [illegible] (ఎం. పి. ఎస్.)

కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల పునర్విభజన

టి. టి. కె. సూచన

మద్రాసు, మే 7

సంక్షేమపథకాలను అమలు జరిపేందుకు, పరిశ్రమలను అధికంగా స్థాపించేందుకు అవసరమయ్యే సొమ్మును సేకరించేందుకు. వీలుగా రాష్ట్రప్రభుత్వాలకు విస్తృత అధికారాలనుఇస్తూ కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాలను తిరిగి పంపిణీ చేయాలని పార్లమెంటుసభ్యుడు శ్రీ టి టి కృష్ణమాచారి నిన్న సూచించారు.

తమిళనాడు కాంగ్రెసు కమిటి సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్రాలకు విస్తృత అధికారాలను ఇవ్వాలని, ఇందుకు వీలుగా అవసర మయితే రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన అన్నారు. అయితే వివిధరాష్ట్రాలమధ్య నదీజలాల పంపిణీకి సంబంధించి కేంద్రప్రభుత్వానికే అధికారం ఉండాలని, అలా ఉన్నట్లయితే నీటి కొరతగల మదరాసువంటి రాష్ట్రాలలోని మిగులు నీటినిసరఫరా చేయడానికి నిరాకరించడమంటూ జరుగదని కూడా శ్రీకృష్ణమాచారి స్పష్టం చేశారు.

ఫిలిం బహుమతి ప్రదానోత్సవం

ఎగ్జిబిషన్ గ్రౌండులో యీ నెల 12 వ తేదీన

హైదరాబాదు, మే 7

ఫిలిం బహుమతి ప్రదానమహోత్సవం యీ నెల 12 వ తేదీన జారీఎత్తున జరుపడానికిగాను ఒక ఆహ్వానసంఘం యిక్కడ ఏర్పాటు చేయబడింది హైదరాబాదు మేయరు శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షులు, శ్రీ కుర్షీద్ హుస్సేన్ కార్యదర్శిగాను వున్నారు

బహుమతి ప్రదానోత్సవం ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరుగుతుంది. రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ నెల 18 వ తేదీని అదేస్థలంలో రాత్రి 9-30 గంటలకు "ముషాయిరా" మరియు కవితా గోష్ఠి జరుగుతుంది. శ్రీయుతులు లూఢియానవి. అక్తర్ ఉల్ ఇమాన్. వీనారాణి మున్నగు కవులు పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలిం జర్నలిస్టుల ఆసోసియేషన్ వారి ఆధ్వర్యమున యీ పుష్పవం జరుపబడుతోంది.

డైరెక్టరు కేదార్‌శర్మ, వి. ఆర్. పోప్రా, దేవానంద్, శోభాకోటి మున్నగు పేరొందిన కారలు యీ పుష్పవానికి వస్తారు.

తాడేపల్లి గూడెంలో సాంస్కృతిక కళాక్షేత్రం

తాడేపల్లి గూడెం. మే 7

స్థానిక సాంస్కృతిక కళాక్షేత్రానికి స్థాపితులైన శ్రీ వరల సూర్యచంద్రరావు అధ్యక్షులు చెక్కో అప్పారావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు బి. ఎస్. ప్రకాశరావు, కొల్లేపర కోటేశ్వరరావు రావూరి అప్పారావు మున్నగువారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. (స్వ. వి.)

తూర్పు పాకిస్తాన్ ఎన్నికలలో పూర్వపు లీగ్ వాదుల పైచేయి

ఢాకా, మే 7

తూర్పు పాకిస్తాన్ రాష్ట్ర అసెంబ్లీలోని 150 స్థానాలలో ఇంత వరకు ఫలితాలు వెలువడిన 90 స్థానాల ఫలితాలలో సగానికు ముస్లింలీగ్ వాదులదే పైచేయిగా కనిపిస్తున్నవి.

ఇప్పటివరకు వారిలో నవాబ్జాదా షహీద్ అలీ, మహీజుద్దీన్ అహమ్మద్ అబ్దుల్ హమీద్ చౌధురి, ఖాజా ఖైరుద్దీన్ మొదలైనవారంతా పూర్వం ముస్లింలీగ్‌తో సన్నిహిత సంబంధాలు కలవారే.

సూడాన్‌కు ఇరాక్ అధ్యాపకులు

బాగ్దాద్, మే 6

బాగ్దాద్ విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు ప్రొఫెసర్లు-వీళ్ళల్లో ఒక స్త్రీ ఉన్నారి- ఖార్టూం విశ్వవిద్యాలయంలో బ

జిల్లాకొక సహకార వ్యవసాయ క్షేత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

సహకార పద్ధతిని సేద్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు ప్రదర్శించి చూపడానికి గాను అన్ని రాష్ట్రాలలోనూ సమూహ ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేశారు తృతీయ ప్రణాళికాకాలంలో జిల్లాకొకటి చొప్పున దేశంలో మొత్తం 330 సమూహ సహకార వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు ఇంత వరకూ 137 పథకాలను ప్రారంభించారు. మొత్తం 657 సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పడ్డాయి సహకార సేద్య కార్యక్రమం త్వరితగతిని అమలు తొడ్డడతాయి సహకార సేద్య కార్యక్రమం ప్రగతిని మదింపు చేయడానికి ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ అధ్యక్షతన కొంత ఒక సంఘం నియమించబడుతోంది.

సమూహ పద్ధతికు పాల్పడ్డంలో సహకార సేద్యపు సమూలు ఏర్పాటు చేయడమే గాక యితర ప్రాంతాలలో స్వచ్ఛందంగా ఏర్పడే సహకార సేద్యపు సంఘాలను కూడా ప్రోత్సహిస్తారు. వాటికి సహాయం చేస్తారు.

పన్నెకారు రైతులూ లేదా భూ వనతి లేని రైతులూ, లేదా ఉభయవర్గాల వారూ సహకార సేద్య సమూల సభ్యులలో అధిక సంఖ్యాకులు

బ్లాకు బడెటు వ్యవసాయపథకాలూ యీ మొదలైన వివిధ ప్రభుత్వ పథకాలద్వారా యీ సంఘాలకు ఆర్థిక సహాయమివ్వడానికి ఏర్పాటు జరిగాయి.

ఖరేసీ సమ్మెదారులతో పోలీసుల సంఘర్షణ

నలుగురి నాయకుల అరెస్టు

బంని ఏప్రిల్ 24 (పి టి ఐ)

ఉద్రిక్తులైన సమ్మెదారులకూ పోలీసులకూ మధ్య సంఘర్షణకు దారి తీసి ఫలితంగా బరేనీ సా నత్తుద్ధి కర్మాగారం స్థలం వద్ద పోలీసు కాల్పులు జరిపారో బందోబస్తు ఏర్పాటు చేశారు

బరేనీ సా నత్తుది కర్మాగారం నిర్మిస్తున్న కార్మికులు సమ్మెదిస్తున్న విషయం వాకబుకు పత్రికలకు విదితమే

ఈ సమ్మె నిర్వహిస్తున్న కమ్యూనిస్టు నాయకత్వంలోని టర్నింగ్ మజ్దూర్ యూనియన్ కార్యకర్తలను ముగ్గురిని శాంతిభద్రతల పరిరక్షణ శాఖ అరెస్టు చేసిన ఫలితంగా సంఘర్షణలు జరిగాయి

సమ్మెదారులు రాళ్ళు విసిరిన ఫలితంగా పోలీసు అధికారులు కాల్పులు జరిపారు. బుల్స్ వదిలేస్తున్న వారితో సహా మాత్రం లేని నుంది గాయపడ్డారని పోలీసులు అన్నారు

చేతులు దాటిపోయే పరిస్థితి ఏర్పడుతున్నట్టు కనిపించగా సమ్మెదారులను చెదరగొట్టే దుకై పోలీసులు లాఠీచార్జి కాల్పులు జరిపారు

మొన్న మధ్యవర్తుల పరిస్థితి అదుపులో ఉన్నది.

సమ్మె కొనసాగుతూ ఉన్నదనీ పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది

విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ మరణం

ఒక విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ ఆర్. పి. సింగ్ మరణించారు

కార్మిక సంఘాల సమోదు

హైదరాబాద్ ఏప్రిల్ 24

ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టంక్రింద హైదరాబాద్‌లో నమోదైన ఎల్ఫ్ పెస్కో కార్మికుల సంఘం మోదు చేయబడింది. ఈ సంఘానికి శ్రీ అబ్దుల్ ఖుర్షీద్ అధ్యక్షులు ఆధ్య ఆర్. డి ప్రసాద్ కార్యదర్శి.

ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టం కింద హైదరాబాదులో నమోదైన ఆంధ్రప్రదేశ్ రయదీఫారం ఎంప్లాయీస్ యూనియన్ సమోదు చేయబడింది దీనికి శ్రీ కె కృష్ణమూర్తి అధ్యక్షులు శ్రీ యస్ ఎ బాలారెడ్డి ప్రధానకార్యదర్శి.

నిజాం హైదరాబాదులోని నిజాం మగరీ ఉద్యోగుల కార్మికుల సంఘం ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధం అనుదులో అ పేకం విదేశభాషలలోకి అనువదించబడాయి. ఆయన వైద్య నిపుణులను తర్కించేయడంలో బాలా కృషిచేసినవారు ఆయన సోవియట్ శాస్త్రవేత్తల సంఘానికి ఉపాధ్యక్షులు; కేన్సర్ ప్రవీణులసంఘంలోనూ అంతర్జాతీయ శాస్త్రం వైద్య సంఘంలోనూ ప్రముఖసభ్యులు; యూరోపియన్ హృద్రోగ చికిత్సా విజ్ఞాన సంఘానికి ఉపాధ్యక్షులు; శాస్త్ర వైద్యం అనే సోవియట్ పత్రికకు ప్రధానసంపాదకులు. సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘంలోనికి కూడా ఆయన చురుగ్గా పాలొంటున్నారు

సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు ఉపాధ్యక్షుడైన ఆచార్య పెట్రోవ్‌స్కీ గడచిన ఏడాది సోవియట్ దేశ సుప్రీం సోవియట్‌కు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు

ఆచార్య పెట్రోవ్‌స్కీ సతీసమేతంగా భారతదేశం వచ్చారు ఆమె కూడా వైద్యురాలే

ఎవి లెప్యోష్కిన్: సోవియట్ మైత్రీసంఘాల సమాఖ్య న్యాయశాస్త్ర విభాగంలో ప్రముఖ సభ్యులు; ప్రసిద్ధి న్యాయవాది; "సోవియట్ న్యాయశాస్త్రం" అనే పత్రికకు ప్రధానసంపాదకుడు రాజ్యాంగ న్యాయశాస్త్ర విషయాల గూర్చి ఆయన దాదాపు 50 వ్యాసాలు రచించారు.

బుఖోరోవ్ ఇస్కాందరోవ్ డి ఎస్.సి: తజిక్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తుకు అధ్యక్షుడు గణిత చరిత్ర విద్యాసంస్థ డైరెక్టరు; సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘం తజిక్ శాఖ అధ్యక్షుడు ఆయన లెనిన్‌గ్రాడ్ చరిత్ర విద్యాసంస్థలో (1936) పట్టభద్రుడైన తరవాత చాలసంవత్సరాలు మార్క్సు బుఖారా సామ్రాజ్య చరిత్రను పరిశోధించారు. ఆయన అనేక గ్రంథాలు రచించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధంలో పాలొని, రెండు విరుదులూ పతకాలూ పొందారు. సోవియట్ భారత సాంస్కృతికసంఘం తజిక్ శాఖ అధ్యక్షుడుగా ఆయన, భారత ప్రజలతో నిత్యం గుర్తించి, తజిక్ ప్రజలకు తెలియజేయడానికి చాల కృషి చేశారు.

ఎ వి. అనికిన్ శోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు ఆర్థికశాస్త్రవిభాగం ప్రముఖ అధికారి సభ్యులూ అంతర్జాతీయ సంబంధాల సంస్థలో పరిశోధకుడు ఆయనకన్నడే పట్టభద్రుడై కొంతకాలం పాటు రాష్ట్ర విదేశ వాణిజ్యమంత్రిత్వ శాఖలోనూ మంత్రివర్గంలోనూ పని చేశారు ఆర్థికశాస్త్రగూర్చి ఆయన చాలా గ్రంథాలు వ్రాశారు సోవియట్ భారత సాంస్కృతికసంఘం కృషిలో చురుగ్గా పాల్గొంటున్నారు.

భారత-సోవియట్ మైత్రి అభివృద్ధి

మాస్కో ఏప్రిల్ 25

సోవియట్ భారత ప్రజల మధ్య మైత్రి దినదిన ప్రవర్ధమానమవుతూంది.

యుగయుగాల భారతీయ సంస్కృతిని గురించి భారతీయుల ఆశలూ ఆశయాల గురించి ఎక్కువగా తెలుసుకోవడానికి వారితో స్నేహం సంబంధాలు పెంపొందించుకోడానికి సోవియట్ ప్రజలు కృషి చేస్తున్నారు.

పరస్పర అవగాహనకూ స్నేహపూరిత సహకారానికి సోవియట్ భారత ప్రజలు చేస్తున్న కృషికి భారతదేశంలో భారత సోవియట్ సాంస్కృతిక సంఘమూ సోవియట్ దేశంలో సోవియట్ భారత సాంస్కృతిక సంఘమూ నెలకొల్పబడడం ఒక చక్కని నిదర్శనం.

ఈసంఘాల కార్యకలాపాలు ఉభయ దేశాల వాసుల దృష్టినీ ఆకర్షించాయి. భారత సోవియట్ సాంస్కృతిక సంఘం పదియవ వార్షికోత్సవం ఉభయ దేశాలలోనూ జరిగినప్పుడు కృష్ణమేనన్ జవహర్ లాల్ నెహ్రూలు అభినందనలు పంపారు. ప్రతినిధి వర్గాల రాజకీయాలు జరిగాయి.

ఇప్పుడు మద్రాసులో భారత సోవియట్ సాంస్కృతిక సంఘ వార్షికోత్సవానికి ఆచార్య వి. వి. పెట్రోవ్‌స్కీ నాయకత్వాన మరొక సోవియట్ ప్రతినిధివర్గం వచ్చింది

ప్రతినిధి వర్గనాయకుని గురించి, పత్రికలు గురించి యిందులో సంగ్రహంగా తెలియజేస్తున్నాము

ఆచార్య వి వి. పెట్రోవ్‌స్కీ: (జననం 1908) కంఠ హృదయ రక్షణ శాస్త్రవిశేషజ్ఞులలోనూ కేన్సర్ తదితర వ్యాధుల చికిత్సలోనూ అంతర్జాతీయ ఖ్యాతిపొందారు గుండె రక్తనాళాలు, గొంతుక-పిటీశ గ్రంథి చికిత్సలో కొత్త పద్ధతులు కనిపెట్టి మొట్టమొదటగా ప్రయోగించినందుకు ఆయనకు 1930లో లెనిన్ బహుమతి లభించింది.

అందులో అ పేకం విదేశభాషలలోకి అనువదించబడాయి. ఆయన వైద్య నిపుణులను తర్కించేయడంలో బాలా కృషిచేసినవారు ఆయన సోవియట్ శాస్త్రవేత్తల సంఘానికి ఉపాధ్యక్షులు; కేన్సర్ ప్రవీణులసంఘంలోనూ అంతర్జాతీయ శాస్త్రం వైద్య సంఘంలోనూ ప్రముఖసభ్యులు; యూరోపియన్ హృద్రోగ చికిత్సా విజ్ఞాన సంఘానికి ఉపాధ్యక్షులు; శాస్త్ర వైద్యం అనే సోవియట్ పత్రికకు ప్రధానసంపాదకులు. సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘంలోనికూడా ఆయన చురుగా పాలొంటున్నారు

టి. టి. కె. ఆస్ట్రేలియా పర్యటన:

సాంకేతిక, ఆయుధ సహాయంపై చర్చలు

ఆచార్య బెర్నార్డ్ ఏప్రిల్ 26

ఇండియా ఆర్థిక రక్షణ సమన్వయ శాఖలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆస్ట్రేలియాలో పర్యటించడానికై నిన్న శాంబెర్రాకు వచ్చాయి అంతకు ముందు ఆయన సిడ్నీలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సహచర శాఖ మంత్రి శ్రీ ఎ శెన్ పెయిర్ వాల్ తో చర్చలు జరపారని పాంకేతిక సహాయాన్ని గురించి, ఆయుధ సహాయాన్ని గురించి ముఖ్యంగా ఆయనతో సంప్రదించానని అన్నారు.

కమ్యూనిస్ట్ చైనా దండయాత్ర సందర్భంలో ఆస్ట్రేలియా ఇండియాకు చేసిన సహాయంపట్ల శ్రీ టి. టి కృష్ణమాచారి కృతజ్ఞతను తెలిపారు.

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

జూన్ మొదటి వారంలో విజయవాడలో ఏర్పాటు

నెల్లూరు, ఏప్రిల్ 24

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వగడ కోటయ్య గారు యిలా తెలియజేస్తున్నారు:

ఆంధ్ర చేనేత కాంగ్రెస్ నూతన కార్యవర్గమును ఎన్నుకొనుటకు సర్వసభ్య సమావేశం వచ్చే జూన్ నెల మొదటి వారంలో విజయవాడలో జరుగుతుంది.

మే నెల 25వ తేదీ లోపల చేనేత కాంగ్రెస్ ప్రతినిధులను (వెయ్యిమంగాల కొక్కరు చొప్పున) ఎన్నుకొనవలసియున్నది ఈ ఎన్నిక కార్యక్రమమును నిర్వహించుటకు గాను, ఆయాజిల్లాలకు ఈదిగువ పేర్కొనబడినవారు ఎన్నికాధికారులు గమనించ బడినారు వారు జిల్లా చేనేత కాంగ్రెస్ సంఘాలతో సంప్రదించి ఆయా జిల్లాల ఎన్నికల కార్యక్రమమును నిర్వహిస్తారు.

(శ్రీ కాకినాడ: (శ్రీ రాపర్తి జగన్నాథరావు (శ్రీకాకుళం; (శ్రీ కాకిన జగన్నాథరాజు తూర్పుగోదావరి; (శ్రీ అక్కోటి వీరయ్య, పశ్చిమగోదావరి; (శ్రీ కాకిన వెంకటరత్నం, కృష్ణా; (శ్రీ అక్కల కోటయ్య గుంటూరు; (శ్రీ భట్టా సమారస్వామి, నెల్లూరు; (శ్రీ తిరుపతి వెంకట సుబ్బయ్య చిత్తూరు; (శ్రీ తిరువీధుల బుచ్చయ్య, కడప అనంతపురం జిల్లాలకు; (శ్రీ తుమ్మలచర్ల గోపాలకృష్ణయ్య, కర్నూలు; (శ్రీ పంచా వారాయణప్పగారలు.

వృక్ష సంపద సంరక్షణకు సమూనా శాసనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

వృక్ష జాతులు నాశనం కాకుండా, నంరక్షించేందుకుగాను "ఒక నమూనా శాసనా"న్ని రూపొందించే విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తోంది. చెట్ల నేమలను యిష్టం వచ్చినట్లు కొట్టివేసే వారికి యీ శాసనం క్రింద కఠినశిక్ష విధించవచ్చును రాష్ట్రాలలో యీ శాసనాన్ని ప్రవేశపెట్టేందుకుగాను యీ శాసనాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపనున్నారు

ఈవాళ యిక్కడ జరిగిన కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇష్టాగోష్ఠి సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ పై విషయం తెలియజేశారు.

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు గాను అనువైన ప్రాంతాలలో భూమిని కొంతముదరా నిర్వహించవలసిందని రాష్ట్రప్రభుత్వాలకు శాసనం సూచిస్తానని కూడా శ్రీ పాటిల్ అన్నారు.

అటవీ సంపదాభివృద్ధికి త్వరితగతిన ప్రణాళికా కాలంలో రూ. 27 కోట్ల ఖర్చయినగా కృషియ పథకాలలో ఆమోదాన్ని రూ. 91 కోట్లకు పెంచారని ఈ సంఘానికి తెలియజేయబడింది 1963-64 లో 6 లక్షల టన్నుల సత్రజని ఎరువు మాత్రమే అభ్యమవుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ ఈ సంఘానికి తెలియజ్జశారు.

బ్రిటిష్ నౌక మునక

బ్రిస్టల్ (ఇంగ్లండ్), ఏప్రిల్ 24 (రాయిటర్)

999 టన్నుల బరువుగల ఒక బ్రిటిష్ వరుకుల రవాణా నౌక "బ్యాటో" బ్రిస్టల్ నౌకాశ్రయం సమీపంలో మరో నౌకతో ఢీకొని సముద్రంలో మునిగి పోయింది.

ఎవరైనా మరణించారేమో ఇంకా తెలియలేదు బ్యాటోలో ఉన్న 13 మంది ఈదుకుని చేరుకున్నారు

"బ్యాటో" మరో బ్రిటిషు లైనుకు చెందిన 411 టన్నుల బరువుగల "సిటీ ఆఫ్ బ్యూక్లేర్"తో ఢీకొన్నది సిటీ ఆఫ్ బ్యూక్లేర్ లండన్‌నుండి వస్తుంది ఇతర వరుకులతో తిక్కగా ఢీ చేరు కొంటూ ఉండగానే నౌకాశ్రయంవద్ద ఈ ప్రమాదం సంభవించింది

లక్షదీవుల పర్యటనకు హోమ్‌శాఖ ఉపమంత్రి సంకల్పం

న్యూఢిల్లీ ఏప్రిల్ 24

దేశీయాగశాఖ ఉపమంత్రి యీ యేడాది ఉత్తరార్థంలో కేంద్రపాలిత ప్రాంతమైన లక్షదీవులను సందర్శించాలని తలపెట్టారు.

శ్రీ ఎ బి రాఘుమా శ్రీ పాట్టెక్కాట్టు నేడు లోక్ సభలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా దేశీయాగ మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎస్. సంజీవార్ బాబిస్ ప్రస్తుత విషయం తెలియజేశారు.

ఇండోనేషియా, ఇండియాల మధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (ప టి. ఐ)

ఇండియా ఇండోనేషియా దేశాల మధ్య వాణిజ్యం క్రమాభివృద్ధికి దోహదమిచ్చే మూడు సంవత్సరాల ఒప్పందంపై నిన్న ఇక్కడి పంతిశాలలో జరిగాయి.

ఈ ఒప్పందం ప్రకారం ఇండియా ఇండోనేషియా నుండి పెట్రోలియం పదార్థాలు, కొబ్బరి రబ్బరు జూట మానెళ్ళు వ్యవసాయోత్పత్తులు దిగుమతి చేసుకొంటుందని సంయుక్త ప్రకటన తెలుపుతున్నది

ఇంజనీరింగ్ పరికరాలు యంత్రాలు విద్యుచ్ఛక్తి ఆసుపవార నమునులు హార్డ్ పేంగులు రసాయనిక పదార్థాలు మందులు తదితర పారిశ్రామికోత్పత్తులు ఇండియానుండి ఇండోనేషియా దిగుమతి చేసుకొంటుంది.

మిర్యాలగూడెంలో దళపతుల శిక్షణ

మిర్యాలగూడెం ఏప్రిల్ 25

మిర్యాలగూడెం తాలుకాలోని దళపతులకు, అత్యవసర కమిటీ అధ్యక్షులకు వారంరోజులపాటు ఏర్పాటు చేయబడిన శిక్షణ శిబిరం నిన్న యిక్కడ జేపీక్ ట్రయినింగు స్కూల్లో ప్రారంభించబడింది. సమావేశానికి మునిసిపల్ చైర్మన్ (శ్రీ డి. నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ రవెన్యూ డివిజనల్ అధికారి (శ్రీ యం. ఎల్. నరహరి ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా దేశాన్ని శక్తివంతమొనరించడానికి ప్రతివారు తీవ్రంగా కృషిచేయాలని వుద్బోధించారు. గ్రామీణ వలంటీర్ దళముల కార్యక్రమం ప్రాముఖ్యత గురించి డెవలప్‌మెంటు అధికారి (శ్రీ బి. సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు గ్రామీణుల సైనిక విలువలను పెంపొందించడానికి యీ కార్యక్రమం మెంతో దోహదమిస్తున్నదని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమములను విజయవంతం మొనరించుట ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడవలసినదని సభాధ్యక్షులు కోరారు

వంచాయతీ విస్తరణాధికారి శ్రీ పి. రాఘవేంద్ర రావు ఎస్. ఇ. ఓ శ్రీ కిషన్ రావు శిక్షణశిబిర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం వార్షిక మహాసభ

సికింద్రాబాద్ ఏప్రిల్ 24 (పి. టి ఐ)

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం వార్షిక మహాసభ మే 25న భీమవరంలో జరుగుతుంది.

సూత్రీమంత్రి అఖిల భారత వెనుకబడిన తరగతుల సమాఖ్య అధ్యక్షుడు అయిన డాక్టర్ సంజాట్ రావ్ చేత ముఖ్య సమావేశాన్ని ప్రారంభిస్తారు.

అలహాబాద్‌కు ప్రధాని నెహ్రూ ఆగమనం

అలహాబాద్ ఏప్రిల్ 24

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు ఆయన ఒక రోజుపాటు అలహాబాద్ విశ్వవిద్యాలయం. మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విదేశాంగ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ జర్ కె నెహ్రూకూడా ప్రధానితో కలసి అలహాబాద్‌కు వచ్చారు

ఇంగ్లీషు స్థానంలో హిందీ ప్రవేశం

జాతి విచ్ఛిన్న తకుదారి తీయగలదని హెచ్చరిక

మదరాసు ఏప్రిల్ 24 (పి టి ఐ)

ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టడం జాతి విచ్ఛిన్నతకు దారి తీయగలదని కేంద్ర యూనియన్ భాషా సదస్సు నిన్న ఇక్కడ తీర్మానం ద్వారా హెచ్చరించింది.

డాక్టర్ సి పి రామస్వామి అయ్యర్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

శ్రీ సి రాజగోపాలాచారి ఇతర తదితరులు ప్రసంగించారు.

అలహాబాద్ విశ్వవిద్యాలయం

అలహాబాద్ ఏప్రిల్ 24 (పి టి ఐ)

అలహాబాద్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవికి ఆచార్య ఎ. ఎన్. ఝా పేరు ప్రతిపాదించారు.

విద్యాశాఖ కేంద్ర సలహా బోర్డు

మే 6 7 తేదీలలో ఏర్పాటు

భోపాల్, ఏప్రిల్ 25

భారత ప్రభుత్వ విద్యాశాఖ కేంద్ర సలహా మండలి సమావేశం వచ్చే నెల 6, 7 తేదీలలో పాటమరిలో ఏర్పాటు చేయబడింది.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె యిల్. శ్రీమతి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు అత్యవసర పరిస్థితి దృష్ట్యా విద్యారంగ పురోగతి తదితర విషయాలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

రాహుల్జీ మృతికి సానుభూతి తీర్మానం

హైదరాబాద్ ఏప్రిల్ 24

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర శాఖ నిర్వాహక సభ్యుడు శ్రీ డి శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షతన తి. 31-4-63 న సమావేశములో భారతరత్న మాజీ రాష్ట్రపతి దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసు అధ్యక్షులు, జాబూ గానేంద్రప్రసాద్ ఆకస్మిక మృతికి చింతిస్తూ దివంగత ఆత్మకు శాంతిని ప్రసాదించవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించింది.

మద్రాసుకు హిందీ ప్రచారోపన్యాసకులు (శ్రీ రామలింగ శాస్త్రి, (శ్రీ సూర్యకాంత్ త్రిపాఠి "నిరాలా" (శ్రీ గులాబ్‌రాయ్ (శ్రీ నీయా రామచరణగుప్తా, దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యవర్గ సభ్యులు అగు (శ్రీ ఆదుర్తి సూర్యనారాయణమూర్తి సుప్రసిద్ధ ఆంధ్రకవి (శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు సుప్రసిద్ధ రచయిత (శ్రీ గోపీచంద్ గార్ల అకాల మృత్యువునకు దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్ర కార్యవర్గము విచారిస్తూ దివంగత ఆత్మలకు భగవంతుడు శాంతిని ప్రసాదించవలసినదిగా ప్రార్థిస్తూ తీర్మానించిరి.

రష్యాలో అబూసింబెల్ దేవాలయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

ఈజిప్టులో అబూ సింబెల్ దేవాలయాల పునరుద్ధరణకు యునైటెడ్ కింగ్డమ్ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ పాటుపడ్డ కృషికి సర్వేక్షణల యావంతో ఈ భారతదేశాన్ని సామగ్రులు, సంపదలు రూపంలో సమీరూ 32 లక్షలు యిస్తామని భారత ప్రభుత్వం ప్రకటించిందని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్ శ్రీమాలి యీవాళ లోక్ సభలో శ్రీ పి. వి. నారువా మరో నలుగురూ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.

లీషావ్-చీ విదేశపర్యటన:

ఆగ్నేయాసియా ప్రజలను మభ్యపెట్టాలనే యత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ఏ విధంగానైనా నా మిత్రులను సంపాదించి ప్రజలను మభ్యపెట్టాలనే ప్రయత్నంలో నా అధ్యక్షుడు మిస్టర్ లూ-షాయ్-చి అసలు నా సహచరులను గాలికి వదిలిపెట్టుకున్నాడు ఇప్పుడాయన ఆగ్నేయ ఆసియా దేశాలలో పర్యటిస్తూ చైనాకే ఆతిథ్యాన్ని యిస్తున్నదని చెప్పి ప్రభుత్వం వైఖరి చాల సబలైనదని ఆయా దేశాల ప్రజలను నమ్మించడానికి నిత్య ప్రయత్నం చేస్తున్నారు కాని మిస్టర్ లూ-షాయ్-చి పొందుతున్నారు ఆగ్నేయ ఆసియా దేశాలలో చైనాకు అనుకూలంగా తియ్యదనమాటలు చెప్పినంత మాత్రంచేత ఆ దేశాల ప్రజలు వెంటనే నమ్ముతారని ఆయన ఆశిస్తే పొరపాటే అవుతుంది ఆయన అమ్మజూపిన చైనా సరుకు వలలోపడ్డ అయితే ఆ దేశాలు మర్యాదగానే దానిని నిరాకరిస్తాయి ఏవిధంగా చైనా పరోక్ష చైనా బూటకపు వరుసను అమ్మాలనే ఉద్దేశంతో ఆయన తరచుగా అతిగా నే ప్రసంగాలు చేస్తున్నారు. మాటవరుసకు రంగూన్‌లో వుండగా లూ-షాయ్-చీ చేసిన ప్రసంగాన్నే తీసికోండి శాంతియుత సహజీవన సూత్రాలను రూపొందించటంలో బర్మా వహించిన పాత్రను ఆయన కొనియాడారు. బర్మా చైనాలమధ్య స్నేహపూర్వకమైన సంబంధాలను గురించి ప్రసావించారు. వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనానికి స్నేహపూర్వకమైన సంబంధాలకూ ఇదివరకని ఉదాహరణ అన్నారు చైనాకు కూడా శాంతియుత సహజీవనంపట్ల మైత్రీ భావంపట్ల విశ్వాసం వున్నదని ప్రోత్సాహం నమ్ముతాం నే ఆశతో చైనా అన్యాయుడు ఇంతగా కుతకోసపడాడు తనకు తిరస్కార ఇచ్చిన బర్మా వారి అభిప్రాయాలకు ఊహించడంలో పొరబడ్డారు మిస్టర్ లూ-షాయ్-చీ బర్మాతో శాంతియుత సహజీవనమనే ఉదాహరణనుగురించి ఆయన అంతగా ఉగడిచారే గాని ఇండియా విషయంలో పెకింగ్ ప్రభుత్వం దీనిని నిరాకరించే దేమో అని బర్మావారు తప్పుకుంటా అనుకొని వుంటారు. పంచశీల సూత్రాలు చైనా అమలుపరచడం అమాటకొస్తే మరో

ఆగ్నేయ ఆసియా దేశాలలో చైనాకు అనుకూలంగా తియ్యదనమాటలు చెప్పినంత మాత్రంచేత. ఆ దేశాల ప్రజలు వెంటనే నమ్ముతారని ఆయన ఆశిస్తే పొరపాటే అవుతుంది ఆయన అమ్మజూపిన చైనా సరుకు వలలోపడ్డ అయితే ఆ దేశాలు మర్యాదగానే దానిని నిరాకరిస్తాయి ఏవిధంగా చైనా పరోక్ష చైనా బూటకపు వరుసను అమ్మాలనే ఉద్దేశంతో ఆయన తరచుగా అతిగా నే ప్రసంగాలు చేస్తున్నారు. మాటవరుసకు రంగూన్‌లో వుండగా లూ-షాయ్-చీ చేసిన ప్రసంగాన్నే తీసికోండి శాంతియుత సహజీవన సూత్రాలను రూపొందించటంలో బర్మా వహించిన పాత్రను ఆయన కొనియాడారు. బర్మా చైనాలమధ్య స్నేహపూర్వకమైన సంబంధాలను గురించి ప్రసావించారు. వివిధ దేశాలమధ్య శాంతియుత సహజీవనానికి స్నేహపూర్వకమైన సంబంధాలకూ ఇదివరకని ఉదాహరణ అన్నారు చైనాకు కూడా శాంతియుత సహజీవనంపట్ల మైత్రీ భావంపట్ల విశ్వాసం వున్నదని ప్రోత్సాహం నమ్ముతాం నే ఆశతో చైనా అన్యాయుడు ఇంతగా కుతకోసపడాడు తనకు తిరస్కార ఇచ్చిన బర్మా వారి అభిప్రాయాలకు ఊహించడంలో పొరబడ్డారు మిస్టర్ లూ-షాయ్-చీ బర్మాతో శాంతియుత సహజీవనమనే ఉదాహరణనుగురించి ఆయన అంతగా ఉగడిచారే గాని ఇండియా విషయంలో పెకింగ్ ప్రభుత్వం దీనిని నిరాకరించే దేమో అని బర్మావారు తప్పుకుంటా అనుకొని వుంటారు. పంచశీల సూత్రాలు చైనా అమలుపరచడం అమాటకొస్తే మరో దేశంతోనూ అని ఎందుకు పలికేగు కూడదు? పెకింగ్ ప్రభుత్వం ఈ విషయంలో ఒకేరకమైన నీతి నియమాలను అనుసరించడంలేదు. కారణం ఏమిటి? ఇది మొదటి ప్రశ్న? ఈ సందేహం బర్మావారికి తప్పకుండా కలిగి వుంటుంది

పోతే కొలంబో రాజ్యాల సమావేశం గురించి లూ-షాయ్-చీ అన్న మాటలు బర్మా వారిని విస్మయ పరిచే వుండాలి. ఈ సమావేశంలో పాల్గొని ఒక నిష్పాక్షికమైన నిర్ణయానికి వచ్చి నందుకు అయనకే - విశేషం ప్రశంసించారు. శాంతిపట్టా ఆసియా-ఆఫ్రికా దేశాల సమైక్యతపటా బర్మాకు ఆసక్తి వున్నదని ఈ విషయం స్పష్టం చేస్తున్నదన్నారు. పెకింగ్ ప్రభుత్వం ఈ విషయాన్ని నిజంగా నమ్ముతున్నట్లయితే చైనా స్వయంగా పాల్గొని, తక్కిన రాజ్యాలతోపాటు యాభాందించిన కొలంబో ప్రతిపాదనలను పెకింగ్ ఆమోదించి వుండవలసింది కాని అలా చేయలేదు. పైగా కొలంబో రాజ్యాలు ఇండియా, పైగా లవట్ల రెండు విధాలుగా ప్రవర్తించాయని తీవ్రంగా నిరసించింది కూడా! ఈ వివరీతం ఎందుకు? ఇది రెండో ప్రశ్న!

మిస్టర్ లూ-షాయ్-చీ చైనా తన పొరుగు దేశాలతో చేసుకొన్న సరిహద్దు పరిష్కారాలను గురించి కూడా మాటాడారు మరి ఇండియాలో సరిహద్దు వివాదాన్ని పరిష్కారం చేసుకోవడంలో ఇబ్బంది ఏముంది? ఇండియా చైనా పరుగుగా లేదని పెకింగ్ ప్రభుత్వం చేసిన విమర్శను బర్మా ప్రజలు సమర్థించడం కష్టం ఎందువల్ల నంటే ఈ విషయంలో ఇండియా అడిగిందల్లా సరిహద్దు తూర్పుభాగంలో మెక్ మెహన్ రేఖను చైనా గుర్తించాలని మాత్రమే. బర్మా విషయంలో ఈ రేఖను పెకింగ్ ప్రభుత్వం గుర్తించింది కాని ఇండియా విషయంలో అందుకు ఒప్పుకోడంలేదు. ఈ విధంగా రెండు ప్రమాణాలను పాటించడం ఎందుకు? ఇది మూడవ ప్రశ్న

ఈ మూడు ప్రశ్నలకూ ఒకేరకమైన సమాధానం వున్నది ఆసియాలో శాంతి ప్రమోదాలను విరోధంగా చైనా తగ్గుచు దిగ్భ్రాంతిలో పెకింగ్ తన కుటిల నీతిని అనుసరిస్తోంది. ఈ దురుద్దేశ్యంతోనే అది పరిధిన దేశాలలో తాత్కాలికమైన ఒప్పందాలను చేసుకొంటూంది. ఈవిధంగా మిత్రులను సంపాదించి ఆయా దేశాల ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తోంది. చైనా చేసిన దురాక్రమణను ఆ దేశాలు ప్రజలూ సమర్థించాని దాని ఆశ. రంగూన్‌లో లూ-షాయ్-చీ ఈ ప్రయత్నమే చేశారు కాని బర్మా చైనా వారి దురాక్రమణ అంతమొందాలని కొలంబో ప్రతిపాదనల ద్వారా తమ వైఖరి ఏమిటో అదివరకే స్పష్టం చేసింది

లావోస్‌లో అమెరికా జోక్యం

కమ్యూనిస్ట్ ఆరోపణలకు బ్రిటన్ త

గోధుమ, మొక్కజొన్న కొనుగోలు ధర:

మణుగుకు రూపాయి చొప్పున పెంచాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 25

వర్తమాన సంవత్సరంలో మణుగుకు రూపాయి చొప్పున గోధుమ మొక్కజొన్న కొనుగోలు ధరలను స్థూలంగా పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

గోధుమ ధరలకు రాష్ట్రాలే పన్నులు విధించాలి

పార్లమెంటులో గోధుమలపై విధించిన దిగుమతి సుంకం రద్దు

గత డిసెంబరులోనూ ప్రభుత్వం పన్నులు పెట్టింది

ఈ సంవత్సరంలోని గోధుమలోని వివిధ రకాలకు రు. 12ల నుండి రు. 14ల వరకు నిర్ణయించారు. మామూలు మొక్కజొన్న కరణ ధరకు రు. 12ల నుండి రు. 15.50గన పైచిలుకు కేంద్రం నుంచింది.

శ్రీ ఆదుర్తి సూర్యనారాయణమూర్తికి సంతాపం

విజయనగరం, ఏప్రిల్ 25

విజయనగర ప్రముఖ వ్యాయవాది శ్రీ పేరవలు శ్రీ ఆదుర్తి సూర్యనారాయణ మూర్తిగారు స్వర్గస్థులైనందుకు వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నగర న్యాయవాదుల సంఘం సభ్యులు ఎస్. నరసింహారావు, టి. ఆర్. ప్రసాదరావు, ఎ. వి. ఎస్. సోమమెట్ మొదలైన అంతయ్య, జి. జనరల్ ఎక్స్క్యూటివ్ కు. శ్రీయుతులు ఎస్. నరసింహారావు, టి. రఘు పతిరావులు ఎన్నికైనారు

రాయదుర్గ్‌లో పాఠశాల దినోత్సవం

రాయదుర్గ్ ఏప్రిల్ 25

రాయదుర్గ్‌లోని జేవిక్ ప్రైవేటు హైస్కూలు దినోత్సవం యిటీవల జరిగింది. అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ హాల్ అధ్యక్షత వహించారు. శ్రీ గురుబాలాజీ హైస్కూలు హెడ్మాస్టరు వారి నివేదికలో. అదనంగా కట్టించవలసిన గదుల నిర్మాణానికి పేర్కొన్నారు. శ్రీ ఎల్. చిన్నపురెడ్డి ఎం. ఎల్. ఎ. గారు పతకాలు, బహుమతులు పంచిపెట్టారు. శ్రీయుతులు జె. ఎస్. రెడ్డి, నిపుణి బాగభూషణం అగర్వాల్ ధర్మ ఉపన్యాసాలు చేశారు. శ్రీ రామయ్యశాయుడు వందన సమర్పణ చేశారు

బీమా ఉద్యోగుల సంఘం-కార్యవర్గ సమితి ఎన్నికలు

హైదరాబాదు ఏప్రిల్ 25 (ఎ.ఎస్.ఎస్)

బీమా ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఇంజ్రేబెడ్ బ్రాంచి ఆఫీస్ తిలక్ రోడ్ హైదరాబాదులో శ్రీ టి. కె. మాచ్యు అధ్యక్షతన జరిగింది. శ్రీ ఎస్. నరసింహారావు కార్యదర్శి నివేదిక చదవగా 1966-67 సంవత్సరానికి తీర్చిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు అధ్యక్షుడు-శ్రీ వి. వి. మల్లయ్య కార్యదర్శి-శ్రీ ఎస్. రఘుపతిరావు కోశాధికారి-శ్రీ పి. కృష్ణారావు ఎక్జిక్యూటివ్ కమిటీసభ్యులు శ్రీయుతులు ఎస్. నరసింహారావు టి. ఆర్. ప్రసాదరావు ఎ. వి. ఎస్. సోమమెట్ మొదలైన అంతయ్య జి. జనరల్ ఎక్స్క్యూటివ్ కు. శ్రీయుతులు ఎస్. నరసింహారావు టి. రఘుపతిరావులు ఎన్నికైనారు

నల్లగొండ వెళ్ళే యాత్రికులకు సౌకర్యాలు

నల్గొండ ఏప్రిల్ 24 (ఎ.ఎస్.ఎస్)

నల్గొండ జిల్లాలో చూడదగిన ముఖ్య ప్రదేశాలను గురించి యాత్రికులకు సవివరంగా తెలియజేసేందుకు హైదరాబాదు నల్గొండ జిల్లా సరిహద్దులవద్ద ఒక "వెల్ కం బోర్డు"ను జాతీయ రహదారివద్ద నెలకొల్పారు

జాగార్జున సాగర్ యాదగిరిగుట్ట దేవాలయం మహిళా విశ్వవిద్యాలయం మొదలైన సంస్థల సమితి గురించిన వివరాలు ఈ బోర్డులపై చిత్రములతో సహా వివరించారు

అంతర్జాతీయ ప్రత్తి సలహా సంఘం

ఉప సంఘాల సమావేశాలు

బెంగుళూరు ఏప్రిల్ 25

వచ్చే సోమవారం ఇక్కడ అంతర్జాతీయ ప్రత్తి సలహా సమావేశం సందర్భంగా నిన్నటి నుంచి సర్వాట్లు జరుగుతున్నాయి.

సోమవారం జరిగే సర్వసభ్య సమావేశానికి అమెరికా వ్యవసాయ శాఖ ఉప మంత్రి జాన్ పి. డంకన్ (జాన్ యర్) అధ్యక్షత వహిస్తారు. ప్రపంచ వ్యాప్తి ప్రపంచ ఆహార సంఘం ప్రతినిధులతో సహా 800 మందికి పైగా ప్రతినిధులు పరిశీలకులు ఈ సభకు హాజరవుతారు.

మూడు సాధారణ ఉప సంఘాలు ఈ వారం సమావేశాలు జరుపుతున్నాయి అవి: (1) ఫలితాలు విలువలు కట్టే సంఘం (2) ఎక్ స్టాలాంగ్ సేవుల్ సంఘం (3) ప్రత్తి ఉత్పత్తి సమస్యల సంఘం. సర్వసభ్య సమావేశంలో చర్చించే నిమిత్తం ఈ సంఘాలు నివేదికలు తయారుచేసి అట్టే పెట్టి ఉంచుతాయి

అంతర్జాతీయ ప్రత్తి సలహా సంఘం ఐక్యరాజ్య సమితికి సలహా యిస్తూ ఉంటుంది ప్రపంచ ఆహార సంఘాలతో సన్నిహితంగా కలిసి పనిచేస్తుంటుంది కమ్యూనిస్టు చైనా మినహాయించి మిగతా ప్రపంచంలో మొదటి ప్రతిలో నూటికి 93 వంతులు. దాన్ని తాడుతో చేయడంలో నూటికి 98 వంతులు ఎగుమతులు చేయడంలో నూటికి 98 వంతులు దిగుమతులలో నూటికి 1 వంతులు ఈ సంఘం ద్వారా జరుగుతాయి దీనిలో ఇండియాకు కూడా సభ్యత్వం ఉంది అది ఆతిథ్య దేశం కూడా కనుక ఈ 22 వ ప్లీనరీ సమావేశానికి ప్రతినిధులను పంపవలసిందని ఐక్యరాజ్య సమితిలోని అన్ని దేశాలకు ఆహ్వానాలు పంపింది

అణ్వస్త్ర పరీక్షలని షేధ ఒప్పందానికై పశ్చిమ రాష్ట్రాల క్రృషి

వాషింగ్టన్, ఏప్రిల్ 25 (రాయిటర్)

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై క్రుశ్చేవ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడానికి తామూ మార్గాలన్ గట్టిగా యత్నిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న ఇక్కడ అన్నారు.

నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

క్రుశ్చేవ్‌తో శిఖరాగ్రసభ జరిపే అదనే వాదని కెన్నెడీ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు

"అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై అంగీకారం కుదిరితే తప్ప శిఖరాగ్ర సమావేశం వల్ల ప్రయోజనం ఉంటుందని అనిపించలేదు" అని ఆయన అన్నారు

క్యూబా సమస్య

"క్యూబాపై మా సంప్రభుత్వాన్ని పర్యాటకులు చేయడంవల్ల క్యూబాలో పరిస్థితి మెరుగుపడుతుందని అనుకోను" అని కెన్నెడీ అన్నారు.

రాజకీయ పరిణామాలు, ఉన్నప్పటికీ క్యూబా పర్యాటకుల మధ్య ఐక్యత అవసరమని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ ఉపన్యాసం

(శివ పేజీ తరువాయి)

చేసున్న ఉపాధ్యాయులు అభివందనీయులని ఆయన అన్నారు

పాఠశాల ప్రాజెక్టులను గురించి పరిస్తూనే, పాఠశాల ఉపాధ్యాయులు శ్రమ శిక్షణ పరిపాలన విషయాల్లో చాలా సహాయకరంగా ఉన్నారని క్లారెన్స్ పేర్కొన్నారు. విస్తృతమైన విశ్వవిద్యాలయ జీవితంలో కూడా ప్రాజెక్టు ఎక్కడా అవజయమన్నది ఎరగరు

విద్యా విషయాలో కూడా 1963 కేంబ్రిడ్జి స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలో ఫలితాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయని క్లారెన్స్ అన్నారు. కళాశాల ఉన్న ఈ ఫలితాలు గత పట్టు హేతు ఇరవై ఏళ్ళ మీద ముచ్చి అభివృద్ధి అని కూడా ఆయన పేర్కొనారు.

ఈ సంవత్సరం మధ్యలో కేంబ్రిడ్జి స్కూల్ సర్టిఫికేట్ స్థానంలో ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్ష నిర్వహించబడుతుందని ఆయన దేశీయ ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎక్జామినేషన్ కౌన్సిల్‌లో కేంబ్రిడ్జి సిండికేట్ వారి సహకారంతో ఈ నిర్ణయం జరిగిందని. ఈ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయములు ఈ పరీక్షలో మెట్రిక్యులేషన్ పి యు సి పరీక్షలకు సమానంగా గుర్తించాలని

విద్యావిధానంలో ఒక సూక్ష్మకర నిర్మాణానికి సంస్కరణలు అభివృద్ధి చెందుతున్నాయనటంలో సందేహం లేదు అన్నారు ప్రెసిడెంటు.

గత కేంబ్రిడ్జి పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారిలో 99 శాతం స్థానిక మెట్రిక్యులేషన్ పరీక్షకు కూర్చుని గొప్ప విజయాలు సాధించారు కూడా అని క్లారెన్స్ మనవి పేర్కొనారు.

క్లిష్టారుగరలో పాఠశాలలు పాటిస్తున్న అభివృద్ధి గూర్చి మాటాడుతూ ఆయన పాఠశాలలో తగిన క్రీడా మైదానాల సౌకర్యాలు లేనందున ఈ రంగంలో అభివృద్ధి పరిమితంగా ఉన్నదన్నారు. పాఠశాలలో ఉన్న కొద్ది పాటి క్రీడా స్థలమే, సెంట్ జార్జికి చెందిన మూడు పాఠశాలలకు వినియోగించుట జరుగుతున్నది. ఈ అసౌకర్యాలు ఉన్నప్పటికీ పెక్కు పోటీలలో ఈ పాఠశాల మంచి విజయమే పొందింది అని కూడా పాఠశాల ప్రిన్సిపాల్ వెల్లడించారు.

ఈ ఉత్సవం జరిగిన రెండు గంటల సమయంలోనూ ఎట్టి అడ్డంకులూ లేకుండా చాలా ఉత్సాహంగా జరిగింది విద్యార్థులు ప్రదర్శించిన పాంపస్కృతిక కార్యక్రమం కూడా సభికుల ప్రశంసలు పొందింది.

ఉత్సవానికి హాజరైన అతిథులు, తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు విద్యార్థులతో హాలంతా నిండి పోయింది

ఉత్తమ సీనియర్ ప్రిఫెక్ట్ బహుమతి అలందార్ హౌస్సెస్ రజ్జికి లభించింది. సెంట్ జార్జి డ్రాయింగ్‌లో ఉన్న స్కూల్ ఎంబ్లెం విగ్రహం ఒకదాన్ని ఈ బహుమతిగా ఇచ్చారు.

కేంబ్రిడ్జి పరీక్షలో ఉత్తమ విజయం సాధించిన రాజ్య భావనానికి సాలార్ జంగ్ బహుమతిని ప్రసాదించారు.

సైమ్సుకు హాగెన్‌డన్ స్మారక బహుమతులు దేవేందర్ దేశాయి శాస్త్రార్థ మెహదీలు గెల్చుకున్నారు. ఇంగ్లీషులో హాగెండన్ స్మారక బహుమతులను వెర్ గెస్ జార్జి (హైస్కూల్)కి కురువిళ్ళచాండి (మిడిల్ స్కూల్) గ్రహించారు.

పార్థ వర్ధనరెడ్డి (11వ తరగతి) గణిత శాస్త్రం వెల్లింగ్ టాం బహుమతి లభించింది.

పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ డి. హెచ్. పాల్ వందన సమర్పణ చేశారు.

ఉద్యోగుల రిటైర్మెంటు వయస్సు

కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలు అందచేయబోదని హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 24 (పి టి ఐ)

తమ ప్రభుత్వశాఖలలోని ఉద్యోగులందరి విరమణ వయస్సు 55 సంవత్సరాలకు పెంచమని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఎట్టి ఆదేశాలను జారీచేయాలని హామీలించడం లేదని, కేంద్రహోం మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో తెలిపారు.

సభ్యుడు శ్రీ యస్. యం కెనరి వోళ్ళకు సమాధానమిస్తూ ఆయన తాము రాష్ట్రాల ముఖ్యమంత్రులతో రెండు సార్లు సమావేశాలు జరిపామని కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలు వారికి సువిదితమేనని, ఈ విషయంలో ఏమైనా చర్యలను గైకొనాలని భావిస్తే నిర్ణయాన్ని చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనే ఉన్నదని అన్నారు.

ఖుద్దుడు శ్రీ యశపాల్ సింగ్ కు సమాధానమిస్తూ ఆయన పదవీ విరమణ వయస్సు పరిమితి పొడిగించేదుకై అఖిల భారత సర్వీసు నిబంధనల సవరణకు ఎట్టి పదిరోజులలోగా ఈ తరువాత జారీచేయనున్నామని అన్నారు.

సభ్యుడు శ్రీ ఉ. స. శర్మకు సమాధానమిస్తూ ప్రస్తుతం సంకల్పించిన సర్వీస్ నిబంధనల సవరణల ప్రకారం 55 సంవత్సరాలు. వయస్సు నిండిన కేంద్ర ప్రభుత్వ అధికారులకు వెంటనే 55 సంవత్సరాలకు పదవీ విరమణ గడువును పొడిగించడమని 55 సంవత్సరాలు నిండక ముందే వారి పదవీ విరమణ గడువు పెంపు విషయాన్ని గురించి వారి నిర్వహణ, శీలం మొదలైన అంశాలను అన్ని సమీక్షించిన అనంతరమే పరిశీలించడం జరుగుతుందని, వారు అర్హులైనవారుగా వున్నవారిలో మాత్రమే వారి పదవీ విరమణ పరిమితిని పొడిగించే విషయాన్ని ఆలోచిస్తారని అన్నారు

అర్హులు కాని వారిని 55 సంవత్సరాల తరువాత కూడా పదవిలో కొనసాగించడానికి అనుమతించబోమని సభ్యుడు శ్రీ టి. కె. చౌధురికి తెలిపారు.

లావోస్‌లో పోరు పునః ప్రజ్వలన

వియన్టైమ్ ఏప్రిల్ 24 (ఎ ఎఫ్. పి)

లావోస్ తటస్థ పాథెట్ లావో సైనికుల మధ్య గతరాత్రి మోరాగు శతఘ్ని కాల్పులు జరిగాయి ఈ సంఘటనతో గత మూడురోజుల మండి కొనసాగిన యుద్ధవిరమణకు భంగం వాటిల్లుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు

కిస్యాంగ్ జవాంగ్ వద్ద తటస్థవర్గం నుండి విడబడిన సైనికులు కాంగ్ కౌ బాయకశ్వాన గల తటస్థవర్గ సైనిక వర్గ స్థావరంపై గతరాత్రి ఒక్కసారి కాల్పులు జరిపారు.

పాథెట్‌లావో హెడ్ క్వార్టర్స్ ఖాంగ్ ఖేలోనూ జార్జ్ మైదానంలోనూ కూడా ఇరువైపు సైనికుల మధ్య కాల్పులు జరిగాయి. బాటోలా వాంగ్ డాంగ్ డీసు గ్రామాలలో తటస్థవర్గ సైనికులకూ తటస్థవర్గం నుండి విడబడిన సైనికులకూ మధ్య కాల్పులు జరిగాయి.

లావోస్‌లో సైన్యాల్ అమలు

లావోస్‌లో పెక్కు మాసాల అనంతరం తిరిగి సైన్యాలు ప్రవేశ పెట్టారు వివిధాలు నుండి వచ్చే వార్తాప్రజల ముఖ్యంగా జాంగ్ కాక్ పోస్ట్, జాంగ్ కాక్ వరల్డ్ పత్రికలలో లోవోస్ పై వ్రాయబడిన ఉద్రిక్త వార్తలు కనుపించకుండా నల్లరంగు పులిమేస్తున్నారు. కమ్యూనిస్టు అనుయాయి వర్గానికి చెందిన సమాచార శాఖమంత్రి ప్రకటన గల వార్త నిన్న నల్లనిరంగు పులిమి చదవడానికి వీలులేకుండా చేసారు

ఉద్రిక్తత కలిగించే వార్తల ప్రచారాన్ని నిరోధించడానికి సెన్సారును తిరిగి అమలు పరచడానికి నిశ్చయించామని పిన్నా సావన్న ఫౌమా అన్నారు

పూవా ఏప్రిల్ 25

రాష్ట్రంలోని చక్కెరపరిస్థితిని అవగాహనా తీసుకుని ధరలు పెంచి అధికలాభార్జన చేయాలని చూస్తే తీవ్రంగా శిక్షించగలమని వర్తకులను మహారాష్ట్ర సివిల్ సప్లైశాఖా మంత్రి హెచ్చరించారు.

ఆదిలాబాద్‌లో జె. వి. కి స్వాగతం

ఆదిలాబాదు, ఏప్రిల్ 25 (ఎ. ఎస్. ఎస్)

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుకు ఆదిలాబాదులో ఈ నెల 22 వ తేదీన బ్రహ్మాండమైన స్వాగతం చెప్పారు

ఆదిలాబాదు పురపాలక సంఘ పౌర సన్మానం ఏర్పాటు చేసింది.

శ్రీ నరసింగరావు తమ ప్రసంగంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో తెలంగాణాలో 510 గ్రామాలకు విద్యుద్ధక్తి సరఫరా జరిగిందని వెల్లడించారు.

పిశోరు, శ్రీశైలం ప్రాజెక్టుల అమలులో, రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి అవసరాలు మరింతగా పరిష్కారం కాగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు

విద్యుచ్ఛక్తి సరఫరాను క్రమబద్ధం చేయటం జరుగుతుందని అయితే దీని వల్ల మీ ఇబ్బందులకు అవకాశం ఉండదని ఆయన చెప్పారు అధ్యతన భారులో ఆదిలాబాదుకు 28 కి లో వాట్ల విద్యుచ్ఛక్తి లభ్యత కాగల ఏర్పాటు చేసారని కూడా విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు వివరించారు.

విద్యారంగానికి కేటాయింపులు తగించరాదు

పంగా రెడ్డి బహిరంగ సభలో పలువురు ప్రముఖుల అభ్యర్థన

పంగా రెడ్డి ఏప్రిల్ 25

విద్యా రక్షణ దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా విద్యార్థి సంఘం నిన్న స్థానిక హైస్కూలులో ఒక బహిరంగ సమావేశము ఏర్పాటు చేసినది హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఖాజీగులామ్ హుస్సేను సభకు అధ్యక్షత వహించారు. సమావేశములకు ఆహ్వానించబడుకూడా శ్రీ శేషుదామోగారు విద్యా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవటానికే గాని ఆందోళనకు ఈ సమావేశం పుద్దేశించబడలేదని అన్నారు.

మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ యం. జాగారెడ్డి, యం ఎల్. ఎ మాట్లాడుతూ అన్ని విషయాలో కొత్త పెట్టినప్పటికీ విద్యా విషయంలో అలా జరక్కుండా యుంటే బాగుండేదని అభిప్రాయపడారు ఈ పుద్యమాన్ని ప్రభుత్వానికి విజ్ఞప్తిగా చేసి జయప్రదమయ్యేటట్లు చూడాలని సూచించారు

సదాశివపేట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జి. రామిరెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరములో ఈ కొత్త జరగకుండా ప్రయత్నం పలుపుతూ కేటాయించిన డబ్బును విద్యావిభోగాన పరచినట్లు నియోగించాలన్నారు.

శ్రీ యస్. విజయరాజకుమార్ మాట్లాడుతూ ప్రతి రంగానికీ, దేశాభివృద్ధికి విద్యలో ముడిపడి యున్నదని దుర్భాంగా యున్న ప్రభుత్వ శాఖలు అనేకముండగా, విద్యాశాఖపై పుపాధ్యాయులకు పొదుపు చేయవలసిన అవసరము లేదన్నారు. అత్యవసరపరిస్థితి పేరుతో ఇప్పటికే జాతీయ పథకాలు నడుచున్న సౌకర్యాలు లేని పుపాధ్యాయులకు మరింత పిరుత్సాహం కల్గించవద్దన్నారు ఒకవైపున పెంచుకోవాల్సిన పోగొట్టుకోవటికి. నిర్బంధ ప్రాథమిక పుపాధ్యాయులకు తగ్గించటంలో అర్థం లేదన్నారు. అధికోత్పత్తి లేకపోవటానికి పలుపంపదపాడి పరిశ్రమ దెబ్బతినడానికి కారణకేతిక విద్యా లోపమే. అత్యవసర పరిస్థితిలో పుపాధ్యాయ సాంకేతిక విద్యాభివృద్ధికి సన్నహిత సంబంధం వున్నదని చెబుతూ ఉపాధ్యాయులలో కోత సమర్థనీయం కాదన్నారు

శ్రీ కిష్టమా చారి అధ్యక్షత మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఒకపూట అన్నమైనా మానుకుంటాం కాని ఒక సంవత్సరం పిల్లల చదువు మానివేయకూడదన్నారు. ఈ కోత పొరపాటున ఈ విషయంలో అందరి దృష్టినీమళ్ళించటానికి ఉపాధ్యాయులే బాధ్యత స్వీకరించటం అభివందనీయం.

అధ్యక్షుని తుదివలుకుల అనంతరం మెదక్ జిల్లా పుపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ యమ్. వాగేశ్వరరావుగారి ధన్యవాదములు, బాలికల నృత్య ప్రదర్శనలతో కార్యక్రమము ముగిసినది.

సమావేశానికి పుపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు హాజరైరి.

సమితి సాంఘిక కమిషన్ అధ్యక్షులుగా తామ్సన్ ఎన్నిక

ఐక్య రాజ్య సమితి ఏప్రిల్ 25 (రాయిటర్)

సమితి ఆర్థిక, సాంఘిక కౌన్సిల్‌కు చెందిన సాంఘిక వ్యవహారాల పరిశీలన కమిషన్ అధ్యక్షులుగా శ్రీమతి విజా తామ్సన్ (యుగోస్లావియా) ఎన్నిక అయారు.

పెరూలో జార్జి అల్యరేజ్ అల్లోవియాగా (యారాగే) యం మహమ్మద్ ఎన్నికయ్యారు (టునీషియా) ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

సెనెగల్ గ్రామంపై పోర్చుగల్ విమానదాడి

తీవ్రనిరసన తెలుపుతూ భద్రతామండలి ఏకగ్రీవ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 25 [రాయిటర్]

ఈ నెల 8వ తేదీన సెనెగల్ సరిహద్దు గ్రామంపై పోర్చుగీస్ విమాన దాడిని తీవ్రంగా నిరసిస్తూ భద్రతా మండలి నిన్న రాత్రి ఏకగ్రీవంగా తీర్మానించినది.

సెనెగల్ భూభాగంపై అలాంటి అతిక్రమణలు ఇకపై తెరికి పునరావృతం కుండా తగు కట్టుదిట్టాలు చేయమని పోర్చుగల్ ప్రభుత్వాన్ని ఈ తీర్మానం కోరింది.

ఈ సమయంలో పరిస్థితిని పరిశీలిస్తూ ఉండవలసినదిగా సమితి ప్రధాన కార్యదర్శిగా ఉథాంట్‌ను భద్రతామండలి ఆదేశించింది సెనెగల్ సార్వభౌమ్య ప్రతిపత్తికి గౌరవిస్తామని పోర్చుగల్ ఇచ్చిన హామీనికూడా తీర్మానంలో పేర్కొనాలని కోరారు.

ఘనా, మొరాకో సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది సెనెగల్ ఫిర్యాదుపై భద్రతామండలి అదేరోజున చర్చకు అనంతరం ఈ తీర్మానాన్ని ఆమోదించింది

పోర్చుగల్ బుకాయింపు

సెనెగల్ ఆరోపిస్తున్న దాడి అసలు జరగలేదనీ, అసలు "ఈచర్చవల్ల అమూల్యమైన కాలంధనం వృథా అయినది" అంటూ పోర్చుగల్ బుకాయించింది.

ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

(ఆంధ్రభూమి విశేషం)

ఏలూరు ఏప్రిల్ 25

ఏలూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సర్వసభ్య సమావేశం బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఇవ్వాటి లక్ష్మయ్య నాయుడుగారి అధ్యక్షతన జరుపబడినది.

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్యాకేజీస్కీము అవలంబనలో రైతుల కష్టములు చదువులో ఈ క్రింద పేర్కొన్న తీర్మానమును శ్రీ పెమ్మరాజు వేంకటపతి ప్రవేశపెట్టగా శ్రీ వెలమాటి పద్మనాభం శేషాచలం బలపరచి ఏకగ్రీవముగా సభ్యులందరు ఆ తీర్మానమును ఆమోదించారు.

"మన జిల్లాలో ప్యాకేజీస్కీమును పురస్కరించుకుని యీ సంవత్సరము రిజర్వుబ్యాంకు వారి పంపబడిన క్రెడిటులిమిటు అప్లికేషను రైతుల యొక్కభారం పెరిగిన పెట్టుబడి ఆధారంచేసుకుని యుండవలసియున్నది కరీఫ్ పంట మే నెల నుండి ప్రారంభమగుచున్నదనీ పంపుసెట్టులోని మెంబర్లకు పాస్‌బుక్కు నిబంధనలు యింతవరకు చేదురుగా అక్కడక్కడ ఒకటి రెండు సంఘములకు తప్ప యే సంఘములకు పాసు బుక్కులు యిచ్చియుండలేదు రైతులు వారి వ్యవసాయ ఖర్చులకుగాను త్వరలో అప్పులు వచ్చునని ఆశయున్నప్పటికీ పాసుబుక్కులు నెల్లింపుకుకు నిరాకరించుచున్నారు. అందువలే బాయిదా మీరిన కాకీలనూ వసూలు అగుటలేదు ప్లాను ప్రకారం బాకపోవుటచేత కొత్త అప్పులు యిచ్చుటకు వీలులేదు

బ్యాంకు వారున్న సంకటములో క్రెడిటు లిమిటు దరఖాస్తుమీద పంపుటకు వీలుకలుగక లేదు కావున యీ బ్యాంకువారు అడ్వాన్సు లిమిటు మంజూరు చేయవలసినదిగా రిజర్వుబ్యాంకు వారు విచారణ చేయవలసినదిగా ప్రభుత్వారు వారిని కోరునూ తీర్మానించడమైనది: యీ విషయములను సమగ్రముగా విచారించి కాళ్ళాలికముగా వెంటనే ప్లాన్లు పూరి అగునట్లు యేర్పాటులు చేయుచ నలపినదిగా శ్రీ రిజిష్ట్రారు వారిని కోరుచూ దీర్ఘకాలికముగా రైతులకు యిట్టి క్లిష్టతతో కాక పరిశుభ్రమైన పద్ధతిలో రైతులకు అప్పులు వచ్చుటకుగాను యీస్కీములో తగిన సవరణలు చేయుటకు యేర్పాటులు చేయవలసినదిగా శ్రీ రిజిష్ట్రారు వారిని ప్యాకర్టి డిపార్టుమెంటు వారికి ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించడమైనది.

విజయవాడనుంచి నాగాయలంకకు కొత్త బస్ సర్వీసు

హైదరాబాదు ఏప్రిల్ 22

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ శీఘ్రంగా ప్రయాణంచేసే బస్ సర్వీసును విజయవాడ నుంచి నాగాయలంకకు యీ వారం ప్రారంభించింది. ఈ మార్గంలో ఉయ్యూరు, పామర్రు కూచివాడ, చల్లపల్లి, అవనిగడ్డ తగులుతాయి.

నగర పరిషత్తు సంఘం ఎన్నికలు

హైదరాబాదు ఏప్రిల్ 24 (ఎ ఎస్. ఎస్)

గోషామహాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 21వ తేదీన హైదరాబాదులో నగర పరిషత్తు సంఘం సమావేశం జరిగినప్పుడు 1968 సంవత్సరానికి ఈ క్రిందివారు హైదరాబాదు పరిషత్తు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు:- శ్రీ వామన్ రావు జాజాలి (ప్రభుత్వ సైన్సింగ్ కళాశాల బషీర్ బాగ్.)

ఉపాధ్యక్షులు:- శ్రీ యతుల్ అబ్దుల్ మజీద్ (మిడిల్ స్కూల్ గోషామహాల్, అనంతశాలాలాల్ (మిడిల్ స్కూల్ మొగల్ పురా.)

కార్యదర్శి:- శ్రీ వరద రాజులు (గోషామహాల్ హైస్కూల్.)

సంయుక్త కార్యదర్శులు:- శ్రీ కె. గి కృష్ణారెడ్డి గోషామహాల్ ఉన్నత పాఠశాల శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు మిడిల్ స్కూల్ ఉర్దూషరీఫ్.

అర్థిక కార్యదర్శి:- శ్రీ జి. మల్లయ్య (మొగల్ పురా మిడిల్ స్కూల్.)

నాదెళ్ళపురుషోత్తమకవి శతజయంతి ఉత్సవం

మచిలీపట్నం, ఏప్రిల్ 25

28 వ తేదీ శనివారం స్వర్గీయ శ్రీ నాదెళ్ళ పురుషోత్తమకవిగారు శతజయంతి ఉత్సవం కాకర్ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతక్రింద, హిందూ కాలేజి ఆడిటోరియంలో జరుగుతుంది. ఈ సందర్భంలో నాటి ఉదయం ఊరేగింపు శ్రీ గాయత్రి సంగీత సభవారి చిత్ర పట ఆవిష్కరణము, గురుపూజ జరుగుతవి. శ్రీ బూర్గుల కృష్ణమూర్తిగారికి, శ్రీ కాళీకృష్ణ కాకర్యులు గారికి పత్రాన్నదర్శనములు సమర్పిస్తారు. పూజానృత్యము కవిసాగోష్ఠి సాయంత్రం, "ఆంధ్రస్థానకవి శ్రీ కాళీకృష్ణ కార్యులుగారు ప్రసంగాలాక్యములు పలుకుతారు. శ్రీయుతులు డాక్టర్ ఎ. వి. నాగేశ్వరరావు అమ్మలగుడక మాధవశర్మ డాక్టర్ కాళ్ళపల్లి అచ్యుతరామయ్య. శ్రీ కాళ్ళపల్లి, కొలాలి అంకవేయులు ఉపన్యసిస్తారు.

నగరంలో వ్యాయామ ప్రదర్శనలు

హైదరాబాద్, ఏప్రిల్ 25

విజయనగర్ కాలనీ వెల్ఫేర్ ఎసోసియేషన్ యాజమాన్యం క్రింద, పాతనూనూ వ్యాయామశాల వారు విజయనగర్ కాలనీ హైస్కూలు గ్రౌండులో 21 ఏప్రిల్ వాయంత్రం గం 5-30కి వ్యాయామ ప్రదర్శనం విస్తరిస్తున్నారు,

మంత్రుల పర్యటన

నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఏప్రిల్ 26 వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు పికింద్రాబాదునుంచి రాజమండ్రికి బయలుదేరి వెళ్ళారు. మరునటి దినం ఉచ్చిలి పంపింగ్ స్కీంకు శంకుస్థాపన చేయడానికి లొద్దెరంలంకకు వెళ్ళి అ తరువాత కొత్తపేట శాఖలాలో పర్యటిస్తారు. ఏప్రిల్ 29 వ తేదీన ఆయన పేరవరువల్లి, అప్పనపల్లి, పెద్దపట్నం, చింతలపల్లి, జగ్గన్న పేటలను దర్శిస్తారు.

ఏప్రిల్ 30వ తేదీన ఆయన బంగారులంక ముమ్మిడివరం కేనవకుర్రు, అమలాపురం కడియంలను దర్శిస్తారు. మే 1 వ తేదీన కడియం జి. నూమిరాడ కాకినాడ హామ్లకోటలను దర్శిస్తారు నెల్లూరును దర్శించివతరువాత సూళ్లూరుపేట మీదుగా మే 6 వ తేదీన ఆయన మదాసు చేరుకొంటారు. మే నెల 7,8 తేదీలలో కృష్ణాజిల్లాలో పర్యటించి విజయవాడ మీదుగా మే 9 వ తేదీన హైదరాబాదుకు తిరిగివస్తారు.

హైదరాబాదు ఏప్రిల్ 25 (ఎ ఎస్. ఎస్)

రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. రామచంద్రారెడ్డి శ్రీ పతిక్ మార్కండేయ చిత్రాల ప్రదర్శనకు అమెరికన్ సాంస్కృతిక కేంద్రంలో ఈ నెల 29 తేదీన సాయంత్రం 6-30 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

వర్తకులకు జరిమానాలు

హైదరాబాద్ ఏప్రిల్ 25

"శాంతి యాత్రికుల" ప్రవేశానికి పెకింగ్ అనుమతించదట

రాజ్యసభలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (పి.టి.ఐ)

"శాంతి యాత్రికుల"ను తమ దేశంలోకి ప్రవేశించనీయరాదని చైనీస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ "బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో వెల్లడించారు.

తూర్పు పాకిస్తానుగుండా "శాంతి యాత్రికుల బృందాన్ని అనుమతించడం స్నేహానికి విరుద్ధమైన చర్యగా పరిగణిస్తామని పాక్ ప్రభుత్వానికి చైనా హెచ్చరిక చేసినట్లుగా తెలుస్తున్నదని శ్రీ శాస్త్రి వివరించారు

"శాంతి యాత్రిక" బృందం సభ్యులు వస్తున్న విషయంగాలు దేశరక్షణ కృషికి హానికరం కాదా అని శ్రీ వాజపేయి తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ శాస్త్రి పై విషయాలను తెలిపారు

ఇండియా హంగేరీల మధ్య సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ ఏప్రిల్ 25

హంగేరీయను ప్రజారిపబ్లిక్ మధ్య జరిగిన సాంస్కృతిక ఒప్పందాన్ని స్థిరపరుస్తూ బ్రాసుకున్న పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందాన్ని 1962 మార్చి 30 న న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి ఆ ఒప్పందాన్ని స్థిరపరుస్తూ బ్రాసుకున్న పత్రాలను 1968 ఏప్రిల్ 25 న హంగేరీ ప్రజారిపబ్లిక్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ కరోలీ ఎల్టెల్సీ, ఆ దేశంలో భారత రిపబ్లిక్ రాయబారి శ్రీ ఎస్. వి. పటేల్ ఒకరికొకరు అందజేసుకున్నారు.

ఫౌండ్రి ఆపరేషన్స్ శిక్షణ కోర్సు

హైదరాబాదు, ఏప్రిల్ 25

ఎట్టుమనూరులోని ఉత్పత్తి కేంద్రలో ఫౌండ్రీ అనుబంధములలో శిక్షణ కోర్సు 1968 జూన్ 15వ తేదీ నుంచి ఆరంభమవుతుంది. ఇందులో చేరడానికి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. తేదీ 1968 మే 15.

ఎట్టుమనూరులో కోర్సు 6 నెలల వరకు జరుగుతుంది ఇక్కడ ఉన్న భారత ప్రభుత్వపు ఉత్పత్తి కేంద్రంలో ఫౌండ్రీ పనులలో శిక్షణ కొరకు మన్నులో జరిగిన అభ్యర్థులకు నెల 1కి రు. 40ల స్టయిపెండు ఇవ్వబడుతుంది శిక్షణ పొందుతున్న వారు మధ్యలో కోర్సును విరమిస్తేట్లయితే స్టయిపెండు డబ్బును తిరిగి చెల్లించాలి.

ఈ శిక్షణ కోర్సులో ప్రవేశం కేవలం వృత్తులు నిర్వహించుతున్న చిన్న తరహా పారిశ్రామిక పేత్తలకూ ఫౌండ్రీ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే పరిమితమై వుంటుంది. కార్మికులు శిక్షణ పొందటానికి వారివారి యజమానుల సిఫారుసు పొంది వుండాలి.

శిక్షణపొందే అభ్యర్థులు ఆహారాన్ని వస్త్రాలూ అభ్యర్థులకు ఇంగ్లీషు కార్మికులకు గనుక పారిశ్రామిక విజ్ఞాన శాస్త్రంలో కార్యనిర్వహణ జ్ఞానం వుండాలి. అంతేగాక వారు ప్రవృత్తిలో శిక్షణ పొంద దలచు కాలంలో అందులో కనీసం ఒక సంవత్సరం అనుభవం కూడా ఉండాలి. ఇంటర్వ్యూ తరువాత అభ్యర్థులు శిక్షణ కొరకు యెన్నుకోబడుతారు.

జూనియర్ రెడ్‌క్రాస్ పోటీ వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 25 ఎ.ఎన్.ఎస్

జమిస్తాన్ పూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సమావేశం నిన్న జరిగింది. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ రెడ్ క్రాస్ సంఘం రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. వాసుదేవ స్వామి రాష్ట్ర రెడ్ క్రాస్ సంఘం వచ్చే విద్యా సంవత్సరంనుండి వార్యుర్ సెకండరీ పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్ సంఘం వాలంటరీ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది అని చెప్పారు.

ఇదివరకు ఈ తరగతులు శిక్షణా శిబిరం ఎనిమిది వారాలు ఉండేది. ప్రథమ చికిత్స హోమ్ నర్సింగ్, స్ట్రెచర్ తరగతులకు యమం చెల్లింపే నిబంధన వీద విద్యార్థుల విషయంలో సడలించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

జమిస్తాన్ పూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. రామకృష్ణారావు సభకు అధ్యక్షత వహించారు కార్యదర్శి జూనియర్ రెడ్ క్రాస్ నిధికి విద్యార్థులనుండి బాక్స్ వసూళ్లు ద్వారా ఐదు రూపాయలు సేకరించారు

కౌన్సిలర్ శ్రీ వి. రామబాబు వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాలలో గత సంవత్సరం 82 విద్యార్థులు శిక్షణ పొందారని నిమ్మలూరు తాలూకా దేవిలో జూన్ నెలలో జరిగే అంతరాష్ట్ర జూనియర్ రెడ్ క్రాస్ సంఘం పది రోజులపాటు నిర్వహించే స్టడీ క్యాంప్‌కు పాఠశాలనుండి కొందరు ప్రతినిధులు వెళ్ళగలరని వివరించారు.

గేస్టర్ హెచ్చార్ బాదులోని అన్ని అభివృద్ధికరమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్నందుకు ఈ సంస్థకు చెందిన జూనియర్ రెడ్ క్రాస్ సంఘాన్ని శ్రీ పాలాయిదేవస్వామి అభినందించారు. విద్యార్థి సంఘం ప్రధాన హితవరి శ్రీ కె. వెంకటాచలం వందన సమర్పణచేశారు

ఇంజనీరింగ్ విద్యార్థులకు సైన్యంలో తాత్కాలిక కమిషన్లు

విశ్వవిద్యాలయ ప్రవేశపథకం ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో భారత ప్రభుత్వం విశ్వవిద్యాలయ ప్రవేశ పథకాన్ని ప్రవేశపెట్టాలని నిశ్చయించినదని రక్షణమంత్రిత్వశాఖ ఈ రోజున ఒకపత్రికా ప్రకటనలో తెలిపింది నిర్దిష్ట సాంకేతిక విద్యార్హతలను యిచ్చే ఇంజనీరింగ్ సంబంధ డిగ్రీకోర్సులో గానీ లేదా డిప్లొమా కోర్సులో గానీ అఖరు సంవత్సరంగానీ లేదా అఖరేడుకు ముందుసంవత్సరంగాని చదువుతున్న అభ్యర్థులకు ఈ పథకంక్రింద ఇంజనీర్ల దళం, సిగ్నల్సు, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్స్‌దళాలలో కొర్తిదళాలకు రిగ్యులర్ కమిషన్లు మంజూరుచేస్తారు.

ఆర్మీ హెడ్ క్వార్టర్సులో సంబంధిత విభాగపు అధ్యక్షులు మొదట్లో విద్యార్థులను ఎన్నిక చేస్తాయి. ఎన్నికైన వారిని వర్సిటీ ఎన్నికబోర్డులు ఇంటర్వ్యూచేస్తాయి వారికి వైద్యపరీక్ష జరుపుతారు ఆఫీసర్ ట్రెయినింగ్ యూనిట్లు (ఎన్. సి. సి.) లోకెడెట్లు అయిన అభ్యర్థులందరు ఇప్పటికే విద్యార్థులు జాతీయ పైనికపరిషత్తులో 1968 జులై కోర్సుకు ముందు డిగ్రీ లేదా డిప్లొమా పరీక్షలకు హాజరవుతుంటే వారికి వర్సిటీ ఎన్నికకోరు ఇంటర్వ్యూ వుండదు కొర్తిదళాలు తాత్కాలిక కమిషన్ మంజూరుచేసిన వారికి 2వ లెఫ్టినెంట్ హోదా ఇస్తారు. వారికి మిగతా సౌకర్యాలు అలవెన్సులు వుండవు

సంయుక్త ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పరిష్కరించాలన్నదే ఉభయ దేశాల అభిమతం" అని సర్దార్ స్వరణ్ సింగ్ వ్యాఖ్యానించారు.

"తక్షణ పరిష్కారావశ్యకత ఉన్న సమస్య గనక, ఈ చర్చలు ముగియాలని ఆశించడం సహజమే" అని భుట్టో అన్నారు.

ఉభయుల వైఖరుల మధ్య అఖాతం పూర్వం ఎలాగె ఉండగా మరోసారి ప్రతినిధి వరాలు సమావేశమై చర్చించ వలసిన అగత్యం కలిగించిన కారణాలేమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా" ఈ సమావేశంలో పరస్పరాన్ని కొత్త యోచనలప్రస్తావన వచ్చింది"అని సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు

చర్చల సడరళిలో మార్పులేదు

న్యూఢిల్లీలో తిరిగి జరగనున్న సమావేశంలో చర్చల పద్ధతి యథాపూర్వంగానే కొనసాగుతుందని శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్ వివరించారు.

మీరు పేర్కొన్న ఆ "కొత్త ఆలోచన" అర్థమేమిటని ఓ విలేఖరి ప్రశ్నించగా ఈ మాటలకు తెలుగు అర్థాలు ఊహించుకోవలదని అన్నారు

'కొత్త సూచనలేమీ రాలేదు'

"నిర్దిష్టమైన సూచనలేమి" లేదని ఏ కొత్త ఆలోచనలేక వాదన అయినకొత్త ఆలోచన అని సర్దార్ స్వరణ్ సింగ్ వివరించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి తుది గడువు నిర్ణయించే ప్రసక్తేలేదన్న భుట్టో అభిప్రాయంలో సర్దార్ స్వరణ్ సింగ్ ఏకీభవించారు" ఈసమస్యయిలా అపరిష్కృతంగా సుదీర్ఘకాలం కొనసాగరాదని సత్వర పరిష్కారానికి కృషి చేయాలనేదే ఉభయుల అభిమతం" అని ఆయన అన్నారు

నిన్న సాయంత్రం జరిగిన చర్చలలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఇండియాకు "అల్టిమేటమ్" ఇచ్చినట్టు కొన్ని పార్టీ పత్రికలలో ప్రచురితమైన వార్తలపట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు.

సంయుక్త అధికార ప్రకటన

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్ చర్చల ఐదవ సమావేశానంతరం నేడు సంయుక్త అధికార ప్రకటన వెలువడింది. ప్రకటనవూర్తిపాఠం "కాశ్మీర్ తత్సంబంధమైన తదితర సమస్యలపై కలకతాలో మార్చి 16వ తేదీ నాడుజరిగినసంభాషణలుగల సమావేశాంతంలో పాక్ విదేశాంగమంత్రి జడ్. ఎ. భుట్టో చర్చలు కొనసాగించే నిమిత్తం కరాచీకి రావలసిందిగా భారత రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌ను ఆహ్వానించారు

"సర్దార్ స్వరణ్ సింగ్ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు. ఈ నెల 21వ తేదీన భారత ప్రతినిధి వర్గ సభ్యులతో కరాచీకి వచ్చారు.

"ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధి వరాలు ఈ నెల 22వ తేదీన పాకిస్తాను సెంట్ బ్యాంక్ భవనంలో అధికారికంగా సమావేశమైనవి.

"ఉభయ దేశాల మంత్రులు అదే రోజు మధ్యాహ్నం తమ తమ సలహాదారులతో సహా సమావేశమై చర్చలు తిరిగి ప్రారంభించారు

"తమ తమ సలహాదారుల తోడ్పాటుతో ఉభయదేశాల మంత్రులు ఈనెల 23, 24, 25 తేదీలలో వరుసగా సమావేశమై కాశ్మీర్ సమస్యకు సంబంధించిన వివిధాంశాలను చర్చించారు.

"చర్చలను వచ్చేనెల 15వ తేదీన ఢిల్లీలో కొనసాగించాలని ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలాయపులు అంగీకరించారు"

సమస్యలపై కలకతాలో మార్చి 16వ తేదీ నాడుజరిగినసంభాషణలుగల సమావేశాంతంలో పాక్ విదేశాంగమంత్రి జడ్. ఎ. భుట్టో చర్చలు కొనసాగించే నిమిత్తం కరాచీకి రావలసిందిగా భారత రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌ను ఆహ్వానించారు

"సర్దార్ స్వరణ్ సింగ్ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు. ఈ నెల 21వ తేదీన భారత ప్రతినిధి వర్గ సభ్యులతో కరాచీకి వచ్చారు.

"ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధి వరాలు ఈ నెల 22వ తేదీన పాకిస్తాను సెంట్ బ్యాంక్ భవనంలో అధికారికంగా సమావేశమైనవి.

"ఉభయ దేశాల మంత్రులు అదే రోజు మధ్యాహ్నం తమ తమ సలహాదారులతో సహా సమావేశమై చర్చలు తిరిగి ప్రారంభించారు

"తమ తమ సలహాదారుల తోడ్పాటుతో ఉభయదేశాల మంత్రులు ఈనెల 23, 24, 25 తేదీలలో వరుసగా సమావేశమై కాశ్మీర్ సమస్యకు సంబంధించిన వివిధాంశాలను చర్చించారు.

"చర్చలను వచ్చేనెల 15వ తేదీన ఢిల్లీలో కొనసాగించాలని ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలాయపులు అంగీకరించారు"

సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యమ్. శ్రీ నగేశ్ పాల్గొనగించినప్పటి దృశ్యం.



ఆంధ్రప్రదేశ్ మెడికల్ అసోసియేషన్ 19వ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ కనకరాజు రక్తదానం చేసున్నదృశ్యం

రూర్కెలా కర్మాగార విస్తరణకు పశ్చిమ జర్మనీ రుణసహాయం

ఒప్పందంపైఎర్ హార్డ్, సుబ్రహ్మణ్యంసంతకాలు

బాన్, ఏప్రిల్ 25 (రాయిటర్)

రూర్కెలా ఉక్కూ కర్మాగార విస్తరణ కార్యక్రమానికి గాను బాన్ ప్రభుత్వం అందజేసే 40 కోట్ల మార్కుల రుణసహాయంపై పశ్చిమ జర్మనీ ఇండియాలు నేడు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రి శ్రీ కార్ల్ స్టీన్ ఎర్ హార్డ్ భారతఉక్కు పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈఒప్పందం పై సంతకాలు చేసారు

"పశ్చిమ జర్మనీప్రభుత్వము ప్రజలూ ఇప్పటివరకూ చూపుతున్న ఆసక్తి ఇక ముందుకూడా చూపుతారని ఆశిస్తున్నాను. తత్ఫలితంగా రూర్కెలా కర్మాగారం మరింత అభివృద్ధి చెందగలదన్న దలో నా కెట్టి సందేహమూ లేదు"అని శ్రీ సి. సుబ్రహ్మణ్యం అన్నారు

భారత దేశంలోని ఇతర ప్రాజెక్టులకుగాను లోగడ అందజేసిన 820 లక్షల పౌండ్ల ఒప్పందాన్ని 614 లక్షల మార్కులరుణ ఒప్పందాన్ని ధృవీకరిస్తూ బాటిపై కూడా ఉభయులు నేడు సంతకాలు చేసారు.

ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలను ఈ సంతకాలు చిహ్నమని ఆర్థిక రంగంలో భారత దేశం పురోగతి సాధనపట్ల పశ్చిమ జర్మనీ పూర్తి ఆసక్తి చూపినదనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రూర్కెలా కర్మాగారనిర్మాణకార్యక్రమంలో పాల్గొన్న ప్యాక్టరీలను కూడా శ్రీ సుబ్రహ్మణ్యం సందర్శిస్తున్నారు.

బెర్లిన్ కుయుసుల్ట్ బాంట్ తోరచ్చేశనివారం వారు శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశమవుతారు. ఆదివారం నాడు తిరిగి స్వదేశానికి వయనమవుతారు

పశ్చిమ జర్మనీ నుండి సమకూర్చుకొన్న ఈ రుణాన్ని ఇరవై ఏళ్ళలోగా తిరిగి చెల్లించాలి దానిపై సంవత్సరానికి ఐదు ముప్పావు శాతం వడి చెల్లించాలి. పశ్చిమ జర్మనీ సంస్థలనుండి పరికరాలను కొనుగోలు చేయడానికి ఈ సొమ్మును వినియోగించాలని భావించినటు శ్రీ సుబ్రమణ్యం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు.

జాతీయ రక్షణ నిధికి అహమ్మదాబాద్‌లోని ఖైదీల విరాళం

అహమ్మదాబాద్, ఏప్రిల్ 25

అహమ్మదాబాద్‌లో నేర్మతి జైలులోని ఖైదీలు జైలులో తాము ఆర్జించుకున్న డబ్బునుంచి రూ. 2 897 రక్షణ నిధికి మరోసారి విరాళంగా యిచ్చారు. వీరు ఇంతవరకు దీనికోసం జాతీయ రక్షణ నిధికి 12,088 విరాళంగా యిచ్చారు. చాలామంది ఖైదీలు రక్తదానం చేశారు. వారిలో ఒక జవాన్లకొరకు తన వేళ్ళాలను దానం చేశాడు.

అహమ్మదాబాదులోని శుభకర్మశాల యజమానులు, పనివారు రూ. 1,734 విరాళంగా యిచ్చారు. ఆ పట్టణంలోని పాదరక్షల ఉత్పత్తిదారుల సంఘం రూ. 663 12 బంగారపు ఉంగరాలను విరాళంగా యిచ్చింది.

అహమ్మదాబాదులోని మస్కటీ వస్త్ర వ్యాపారుల సంఘం, పంచకుల వ్యాపారుల సంఘం వరుసగా రూ. 11,799 రూ. 1,788 విరాళంగా యిచ్చాయి.

గుజరాత్ విద్యుచ్ఛక్తి మండలి నిబ్బంది రూ. 8,000 అహమ్మదాబాద్ న్యూ కమ్ప్యుయల్ మిల్స్ [నెం.1] కార్మికులు నిబ్బంది రూ. 1,226 విరాళంగా యిచ్చారు.

జవాన్లకు తేనీరు

అస్సాంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంగంజ్ శాఖలో జాతీయ రక్షణనిధి కొరకు రూ. 88 251 218 గ్రాముల బరువుగల సువర్ణ ఆభరణాలు పుచ్చబడినాయి.

ఇంతేగాక జవాన్లకు విరాళంగా 11 లేయాకు బంగిలు సరిహద్దు ప్రాంతాలకు పంపబడినాయి.

అస్సాంలోని గోవర్ పరా సబ్ డివిజనులోని బాలుగు సంస్థలు రక్షణ నిధి కొరకు డబ్బును పోగు చేశాయి.

సంత్ ఫతేసింగ్ రాజస్థాన్‌లో ఉన్నట్టు ఆచూకీ

చండీఘర్ ఏప్రిల్ 25 (పి.టి.ఐ)

అకాలీదళ నాయకుడు సంత్ ఫతేసింగ్ రాజస్థానులోని గంగానగర్ జిల్లా బుధా జావార్ గ్రామానికి వెళ్ళినటు ఇక్కడ అధికారవర్గాలు భావిస్తున్నవి

అకాలీ నాయకుడు బుధావారం వాడు ఉదయం జీపులోరులో అమృత్‌సర్ నుండి బయలుదేరి 30 మైళ్ళదూరంలో బియాస్ సమీపంలో ఉన్న ఆడవులలోకి వెళ్లారని ఆ తరువాత కనపడలేదని తెలుస్తున్నది.

జనసంఘ, స్వతంత్రపార్టీల కువిమర్శల నెదుర్కోవాలి

కాంగ్రెసు వాదులకు ప్రధాని ఉద్బోధ

అలహాబాదు ఏప్రిల్ 25 (పి టి ఐ)

ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా చైనా దురాక్రమణ అనంతరం అనుసరిస్తున్న వైఖరిని ప్రధాని నెహ్రూ నేడు తీవ్రంగా విమర్శిస్తూ, వారు ఒక వంక చైనా దురాక్రమణను ఖండిస్తూనే, కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాలను అదేపనిగా దుయ్యపడుతున్నారని అన్నారు.

జిల్లా కాంగ్రెసు కార్యవర్గ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన కాంగ్రెసు సంస్థను పటిష్టం చేయాలని ప్రతిపక్షపార్టీలు ముఖ్యంగా జనసంఘం స్వతంత్ర పార్టీలు వారు చేస్తున్నపార్టీ వ్యతిరేక ప్రచారానికి తలవంచరాదని వారికి ఉద్బోధించారు.

సంస్థ సక్రమంగా ఉండటం ప్రధాన విషయమని సభ్యులంతా దీనికి సంపటితంగా కృషి సల్పాలని ప్రతిపక్షాల వ్యతిరేక ప్రచారాన్ని అడుగడుగూ ప్రతిఘటించి ప్రతిగా ప్రచారం చేయాలని కేవలం ప్రేక్షకుల వలెనిలిచి చూస్తూ ఊరుకోరాదని అన్నారు.

డాక్టర్ లోహియా సోషలిస్టు పార్టీని గురించి ప్రస్తావిస్తూ దీనిని ఒక పార్టీగా తాను గుర్తించడం లేదని కేవలం "గుండాగిరిగా" భావిస్తున్నామని అన్నారు

జన సంఘం అభివృద్ధి విరోధక పార్టీ అని కాంగ్రెసు మూల సిద్ధాంతాలకే వ్యతిరేకమని కాంగ్రెసు వాదులు వెనకంజ వేయరాదని దేశాన్నెదుర్కొంటున్న వివిధ సమస్యలలో గల బాధక బాధకాలను వారు అవగాహన చేసుకోవాలని అన్నారు.

స్వతంత్ర పార్టీని రాజులు భాగ్యవంతుల పార్టీగా అభివర్ణిస్తూ, అది సాధారణ ప్రజల పార్టీ కాదని అన్నారు.

అనంతరం ఆయన భాషా సమస్యను గురించి ప్రస్తావిస్తూ, హిందీ ఇంగ్లీషు భాషల విషయమై వాటి మధ్య ఎట్టి వివాదమూ లేదని, హిందీ భాషా ప్రాంతాలలో దానిని పరిపాలనా వ్యవహారాలలో ఉపయోగించవచ్చునని అయితే, దేశంలోని అన్ని ప్రాంతాలనుండి వచ్చిన వారిలో ప్రభుత్వశాఖలు నిండి ఉన్నందున కేంద్ర స్థాయిలో దానిని నిర్బంధం చేయజాలమని అన్నారు

దేశంలో ప్రధానమైన 14 భాషలు అభివృద్ధిపొందేవే తమ అభిమతమని అయితే అధికారుల బాధ్యతల ద్వారా ఏ భాషా అభివృద్ధిచెందదని భాషాభివృద్ధి వారు తోడ్పడజాలరని అన్నారు.

వాస్తవానికి హిందీకన్నా బెంగాలీ, మరాఠీ తమిళ భాషలలోనే విలువైన సాహిత్య మున్నదని అన్నారు.

భుట్టో ప్రకటన

(1వ పేజీ తరువాయి)

రించారు.

ఇండియా పాకిస్తాన్ దేశాలు ముఖాముఖి చర్చలు జరిపితే సమస్యలు పరిష్కారం కాగలదనే అభిప్రాయాలు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో వ్యక్తమైనందుకే చర్చలకు పాకిస్తాన్ అంగీకరించినటుకూడా భుట్టో పేర్కొన్నారు.

"ఈ సమస్యను మేము సమగ్రంగా చర్చించాము" అని భుట్టో అన్నారు.

ఈ నెల 16వ తేదీన సెంటో కూటమి మంత్రిమండలి సమావేశానికి కరాచీకి రానున్న పశ్చిమ రాజ్యాల ప్రముఖులు "ప్రతిష్టంభనను తొలగించడంలో" సహాయం చేస్తారా అని ప్రశ్నించగా" విభేదాల తగ్గించడంలో వారు సాయపడవచ్చు" అని భుట్టో అన్నారు.

డీన్ రస్క్, లార్డ్ హోమ్ డంకన్ శాన్డ్స్ సెంటో సమావేశానికై కరాచీ రానున్నారు.

"కాశ్మీర్ సమస్యను పరిష్కరించే నిమిత్తం ఒప్పందం కుదుర్చుకోవాలనే సంకల్పమే ఉంటే" అంగీకార యోగ్యమయ్యే "నిర్మాణాత్మక, వాస్తవిక రాయితీ" మేన వైఖరిని పాకిస్తాన్ అవలంబించినట్టు భుట్టో ప్రకటించారు.

"పశ్చిమ్టంభన పర్యవసినప్పటి కూడా మా ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా నిర్మాణాత్మక వైఖరినే ప్రదర్శించాము. మా ప్రాథమిక సూత్రాల మాత్రం జరిపే యోము" అని భుట్టో అన్నారు.

ఇండియా, పాకిస్తాన్ దృక్పథాలలో ప్రాథమికంగానే వ్యత్యాసాలున్నాయని భుట్టో అన్నారు.

"ఇండియా పాకిస్తాను ప్రజలకేకాక కాశ్మీర్ ప్రజలకు సైతం అంగీకార యోగ్యమైన పరిష్కారాన్ని పాకిస్థాన్ కాంక్షించింది".

"నిర్ణయం కావలసింది వారి భవిష్యత్తు వారు తమ స్వయం నిర్ణయ హక్కును వినియోగించు కోవాల్సి ఉంది" అని ఆయన అన్నారు.

"ఈసమస్యపై చలనతత్వ పూరితమైన ఏ పరిష్కారానికైనా మేము వ్యతిరేకులమే" అని భుట్టో అన్నారు.

తుల్జాపూర్‌లో శ్రమదాన్ సప్తాహానికి చవాన్ ప్రారంభోత్సవం

తుల్జాపూర్ (ఉస్మానాబాద్ జిల్లా) ఏప్రిల్ 25 (పి టి ఐ)

తెల్జాపూర్‌లో శ్రమదాన్ సప్తాహానికి రక్షణమంత్రి శ్రీ యశ్వంత్ రావు బల్వంతరావ్ చవాన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు.

మహారాష్ట్రమంతటా జరిపే ఛత్రపతి శివాజీ పేరిన జయంత్యుత్సవం కూడా శ్రమదాన్ సప్తాహపు మొదటి రోజున కలిసివచ్చింది

రక్షణమంత్రి ఒక పాత్రలో జవార్ పొలంలో గట్టు పుల్లదాసు సప్తాహానికి ప్రారంభోత్సవం జరిపిన తొలుత. భూసార రక్షణలో ఒక భాగంగా, వెయ్యిమంది రైతులు. తాలూకా పరిధాన కేంద్రానికి చెందిన పౌర ప్రముఖులు" పాలనికి గట్టులేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగత శ్రమదానం చేసారు.

ఈ సందర్భంలో అక్కడ చేరిన రైతులనుద్దేశించి రక్షణమంత్రి వివరిస్తూ వ్యవసాయాన్ని పట్టిన దండంవల్ల రాష్ట్రం ద్వారా దేశాన్ని శక్తివంతం చేసినట్లవుతుందని, రాష్ట్ర పంచవర్ష ప్రణాళిక వ్యవసాయాభివృద్ధిపై ఆధారపడి ఉన్నదని దీనివలే యిరోధి విధంగా చెప్పాలంటే వ్యవసాయ రంగంలో రైతాంగపు సమృద్ధి పైనే రాష్ట్ర సమున్నత ఆధారపడి ఉన్నదని అన్నారు.

గిరిజన పరిశోధక సంస్థ

హైదరాబాద్, ఏప్రిల్ 25

ఎకైవేజ్ మద్యనిషేధం, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారు ప్రారంభోత్సవంచేసిన హైదరాబాదు గిరిజన సాంస్కృతిక, శిక్షణాసంస్థ రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కొరకు 1968 ఏప్రిల్ 8వ తేదీనుంచి ఏప్రిల్ 22వ తేదీవరకు తొలిసారిగా స్వల్పకాలిక ఓరియంటేషన్ శిక్షణ కోర్సును నిర్వహించింది.

ఈ శిక్షణ కొరకు విద్యా (సాంఘిక సంక్షేమ) శాఖ సెక్రటేరియట్, సాంఘిక సంక్షేమం వ్యవసాయం సహకారం మహిళాసంక్షేమం, అడవుల సాంకేతిక విద్య ఆ శాఖలకు అధికారులను డిప్యూటీ చేశాయి.

శిక్షణ కాలంలో వివిధ శాఖాధికారులు 40 ఉపన్యాసాలు, 12 విస్తృత ఉపన్యాసాలు, యిచ్చారు. అంతేగాక శిక్షణ పొందినవారు "బంజారాహిల్స్" అప్పర్ సాగర్ కాలనీలోని పర్యాల్గార్ నివాస స్థానాన్ని గూర్చి ఆర్థికసాంఘిక పరిశీలన కూడా చేశారు.

గిరిజనుల చట్టాలు వారి ఆర్థిక పరిస్థితి రెవిన్యూ శిస్తు పద్ధతులను గూర్చి సవ్యంగా అర్థం చేసుకోవాలని శిక్షణ కోర్సులలోని శిక్షణ పొందిన వారికి తెలియజేయడమైంది కార్యనిర్వహణపై కూడా, పరిపాలనా వ్యవహారాలపై కూడా వారికి అవగాహన చేసుకొన్నట్లయితే శిక్షణ పొందిన వారు తాము నిర్వహించవలసిన విధుల స్వభావాన్ని తెలుసుకోవడమే గాక, కర్తవ్యభారం నిర్వహణకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించడానికి కూడా వీలుకలుగుతుంది

శిక్షణముగింపు రోజుతంటే 1968 ఏప్రిల్ 22వ తేదీన సాంఘిక సంక్షేమ శాఖా డైరక్టర్ శ్రీ యం. వి. రావారావు ఐ. ఏ. యస్, అధ్యక్షతన ఒక గోష్ఠి జరిగింది. గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ డైరెక్టర్ శ్రీ వి. కమలా మనోహరరావు గోష్ఠిని ప్రారంభించారు. ఈ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ప్రతాప్ శిక్షణ కార్యక్రమాన్ని గూర్చి నివేదిక చదివారు.

ప్రాథమిక విద్యా కార్యక్రమాలలో మార్పులు లేవు

రాజ్యసభలో డాక్టర్ శ్రీ మాలి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఇంతవరకు ఏ రాష్ట్రం కూడా తమ ప్రాథమిక విద్యకు సంబంధించిన దశలవారీ కార్యక్రమంలో ఎటువంటి మార్పుగానీ చెయ్యలేదు ఈ దశలవారీ కార్యక్రమంలో ఏవైనా మార్పులు అవసరమా కాదా అన్న విషయం ఆయా రాష్ట్రాలకు తృతీయ ప్రణాళికలో మిగిలిన సంవత్సరాలకు గాను ప్రాథమిక విద్య విస్తరణ ఆదుబాటులో ఉన్న విధులపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయాలు ఈ వేళ రాజ్యసభలో శ్రీ జైరామ్ ద్వివేది అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. యల్. శ్రీ మాలి తెలియచేశారు.

వెలుగులు విరజిమ్మిన పాలపుంత అని కొందరనవచ్చు.

మరి కొందరు తారకావళి అని పేరెట్టవచ్చు

మే నెల 17న ఫతేమైదానంలో జరిగే

ఫిలిం స్టార్స్ ఫెస్టివల్

అత్యంత మనోహరమైనదని అందరూ అంగీకరిస్తారు.

కన్నులకు మిరిమిట్లు గొలిపే అపూర్వ పాత్రలలో సుప్రసిద్ధ తెలుగు సినిమాతారలను చూచే అవకాశం జారవిడుచుకోకండి.

టిక్కెట్టు దొరుకు స్థలాలు :

స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, ఫతేమైదానంలో ఫెస్టివల్ కార్యాలయం, హైదరాబాద్.

డి. ఐ. పి. ఆర్., ఎ. పి.

అత్యవసర పరిస్థితిపై రేడియో కార్యక్రమాలు

సంయుక్త కార్యక్రమ సలహా సంఘం చర్చ

హైదరాబాదు ఏప్రిల్ 25

ఆకాశవాణి హైదరాబాదు విజయవాడ కేంద్రాల సంయుక్త కార్యక్రమ సలహా సంఘం యివాళ మధ్యాహ్నం ఇక్కడ సమావేశమయింది. ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం డైరెక్టరు శ్రీ బి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. విజయవాడ కేంద్ర డైరెక్టరు శ్రీ డి. కె సేన్ గుప్తాకూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

జాతీయ అత్యవసరపరిస్థితిని గురించి ఆకాశవాణి ప్రసారం చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను యీ సంఘ సమీక్ష

అధికార భాషా బిల్లు పరిశీలనకు లోక్ సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (పి టి ఐ)

ప్రాంతీయ పేరణకుగాను 8వ షెడ్యూలు కమిటీ గాని నివేదిక్షాలపై తీర్మానాలను తోసిపుచ్చిన అనంతరం అధికార భాషల బిలు పరిశీలనకు లోక్ సభ నేడు స్థూలంగా ఆమోదించింది.

ఈ బిల్లుపై రేపు లోక్ సభ వివరణగ పరిశీలన జరుపుతుంది.

వివరణలకు నిర్ణయం

ఈ బిల్లుపై అధికార వివరణలను త్రిభాషా సూత్రాలని ప్రభుత్వం నిర్ణయించిట్టు హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇంతకుపూర్వం ప్రకటించారు.

[illegible] తరువాత దేశాలకు పరిస్థితి సమీక్షించి నిమిత్తం రాష్ట్రపతి నియమించిన మంత్రి బృందం పార్లమెంటు తీర్మానం ద్వారా కమిటీని ఏర్పాటుచేయడానికి ఈ చట్టంవల్ల వీలు కలుగుతుంది. తరువాత తరువాతకు చెందిన మొత్తం 30 మంది సభ్యులు ఈ కమిటీలో ఉంటారు.

ఈ కమిటీ నివేదికను రాష్ట్రాలు పంపి కూడా అభిప్రాయాలను కూడా తెలియజేస్తారు.

భాషామార్పుకు తిరస్కృతి

1965 అనంతరం హిందీతోపాటు ఆంగ్లాన్ని కూడా ఉపయోగించే పక్షంపై "పక్ష"అనే పదానికి బదులు "బలగాలి" అనే పదం కూడా అభ్యర్థనను అయన అంగీకరించలేదు.

ఈ పదం మార్పువల్ల హిందీ ప్రత్యేకతకు రెండూ కొనసాగాలనే వ్యక్తులకు ఆస్కారం ఉంటుందని పార్లమెంట్సభ్యులు మాటాడినట్టు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తెలిపారు.

శ్రీ. యం కె పత్యుల వాకౌట్

బిలు పరిశీలనకై ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించేముందు శ్రీ కె. మహాలింగం కాంగ్రెస్ సభ్యుడు ఇది ద్రవిడనాడ్లో జగం సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

సభలో ప్రకటన చేయడానికి శ్రీ మహాలింగం యత్నించారు.

అధికార భాషా బిలు ద్వారా హిందీని బలవంతంగా తుద్దేశానికి తమ [illegible] ద్రవిడము నేత్రకజగ సభ్యులు తరవన తెలిపారు.

వివరణలు [illegible]

[illegible] ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ వాయుకుడు శ్రీ [illegible] శ్రీ యస్పాల్ సింగ్ (స్వ) [illegible] ప్రతిపాదించారు.

ఈ రెండు స్వరణలపైన వోటింగ్ జరిగింది

శ్రీ యాదవ్ ప్రతిపాదించిన వవరణ అనుకూలంగా 11 వోట్లుకాగా వ్యతిరేకంగా 206 వోటు వచ్చాయి.

శ్రీ యస్పాల్ సింగ్ ప్రతిపాదించిన వవరణ అనుకూలంగా 19 వోట్లు కాగా ప్రతికూలంగా 204 వోట్లు వచ్చాయి తత్ఫలితంగా రెండు వవరణలూ తిరస్కరించబడ్డాయి

బిలు పరిశీలనకై మంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అంతట సభ ఆమోదించింది

హోమ్ మంత్రి ప్రవంగం

[illegible] ఈ బిల్లు కొనసాగింపు సమయంలో [illegible] ఇచ్చిన మూడు హామీలను [illegible] పొందుపర్చడం జరిగినదని హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ [illegible] ప్రవంగంలో పేర్కొన్నారు.

హిందీ బలవంతంగా రుద్దడం జరుగు

హాస్యం
హిందీ
అత్యద్భుతసాహసోపేతమైన
కుటుంబ గాథాచిత్రము
జెమినీ పిక్చర్
ఇప్పుడు ప్రదర్శించబడుతోంది
ప్యాలెస్-హైదరాబాద్
అజంతా-సికిందరాబాద్
ఆట లు 8-30, 3-30, 9-30
నిర్మాత ... ఎస్ ఎస్ వాసన
దర్శకత్వం... కిషోర్ సాహు
సంగీతం... పండిట్ రవి శంకర్
పాటలు ... షకీల్ బద్దాని
సంగీతం ... రవి
ఇంకా
లాలలో ముఖ్య కేంద్రాలలో కూడా

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors at the "Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Na[illegible]gopal, L.M.E., Editor: [illegible] Sastry.

రాష్ట్రప్రభుత్వంఅభ్యర్థన

(1వ పేజీ తరువాయి)

కంగా ధృవీకరణ జరిగేవరకు తాను ఈ విషయాన్ని గూర్చి ఎట్టివ్యాఖ్యా చేయడానికి వీలేదని అయనఅన్నారు.

"అధికార పూర్వకమైన ధృవీకరణ కోసం ఢిల్లీకి అభ్యర్థన చేశాం. ఢిల్లీ నుండి సమాచారమూ అందలేదు. ఇదంతా కేవలం వ్యవహారోజనాలకు పని గటుకొని ప్రచారం చేసినగాని వాస్తవమేనని వ్యక్తిగతంగా నేను అభిప్రాయపడుచున్నాను అన్ని ధృవీకరణాలను సాకల్యంగా పరిశీలించి జాగ్రత్తగా ఆలోచించిన మీదటనే కేంద్రం అవారును ప్రకటించినది కేంద్రం ఈ విధంగా ఘడియ ఘడియకూ మనసు మార్చుకొంటుందని నేనుకోను అన్నారు శ్రీ మన్బారెడ్డి

విన్న సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఇనాగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ అశోకేసన్ మహారాష్ట్ర మంత్రులకు కేంద్రమంత్రి ఇచ్చిన హామీలార్తను గురించి అడగగా తనకా ఊసే తెలియదని అయన సమాధానం చెప్పినట్టు తెలుస్తున్నది

ఢిల్లీకి వెళ్లిన మహారాష్ట్ర మంత్రుల పరిస్థితి పర్యవసానం వాయకత్వం వహించిన మహారాష్ట్ర అర్థిక మంత్రి "అవార్డును అంగీకరిస్తే తమరాష్ట్రానికి మిగిలేది 40 టి యం పి. అడుగుల నీరైనా వాటాలుగన ప్రణాళిక పథకాల కోసం మిగిలేట్టు లేదని చేసిన ప్రకటన ఇక్కడ నిస్మయం కలిగించింది.

మహారాష్ట్రకు 480 టి యం పి అడుగుల నీరు కేటాయించడంవల్ల రాష్ట్ర ప్రణాళిక పథకాల కోసం అతిక్రమించి 40 టి యం పి. అడుగుల నీరు మాత్రమే మిగులుతుందని తెలుపూ మహారాష్ట్ర మంత్రి పత్రికటనలో 360 టి యం పి అడుగులనే వినియోగం వివరాలని కింద విధంగా తెలియజేశారు.

1951 సంవత్సరానికిముందు పూర్తి చేయబడిన పథకాల కోసం 95 టి యం. పి. అడుగులు ఆ తరువాత పూర్తిరాయబడి అమలు పరచబడుతున్న ప్రాజెక్టులకోసం 87 టి యం పి అడుగులు; అమలు జరుగుతున్న రెండవ మూడవ ప్రణాళికలకోసం 118 టి యం. పి అడుగులు; ప్రారంభించవున్న మూడవ ప్రణాళిక పథకాల కోసం 76 టి. యం. పి. అడుగులు; కొయ్నా ప్రాజెక్టుకు 50 టి యం పి అడుగులు.

36 టి. యం పి అడుగుల నీరు మిగులుతుందని కేంద్రం ఎట్లా అంచనా వేసిందో తనకు అర్థంకాలేదన్నారాయన

మహారాష్ట్ర మంత్రి ప్రకటనపై శ్రీ మన్బారెడ్డి వ్యాఖ్య

మహారాష్ట్ర అర్థిక మంత్రి ప్రకటనపై ఆయన అభిప్రాయమేమిటని విశ్లేషించగా ఆయన పేర్కొన్న అంశాలు వాస్తవమైనట్టుగా లేవని శ్రీ మన్బారెడ్డి అన్నారు.

మహారాష్ట్రకు మూడవ ప్రణాళిక కాలంవరకూ ఇంకా 166 టి.యం పి అడుగుల నీరు వాటాగన వస్తుందని ప్రాజెక్టులకోసం మిగిలి ఉంటుందని శ్రీ మన్బారెడ్డి అన్నారు.

ఉభయ రాష్ట్రాలకూ ఒకే సూత్రం వర్తింపజేస్తే అభ్యంతరం లేదు"

ఈ విషయమై తాను నిజాదంలోకి దిగదలచుకోలేదని, మహారాష్ట్ర కోరుతున్న సూత్రాన్ని కేంద్ర అంగీకరించకూడా వర్తింపజేస్తే ఆ సూత్రాన్ని అంగీకరించడానికి తనకెట్టి అభ్యంతరంలేదని శ్రీ మన్బారెడ్డి అన్నారు

మహారాష్ట్ర లెక్కప్రకారం ఆంధ్రకు 57 టి యం. సీ. అడుగులు లోటు

శ్రీ మన్బారెడ్డి ఈ అంశాన్ని వివరిస్తూ ఇలా అన్నారు.

"మహారాష్ట్ర పాటిస్తున్న సూత్రం ప్రకారం మేచూస్తే గుల్జారీ కమిషన్ తేల్చిన లెక్కల్నిబట్టి 78 టి యం. పి. అడుగుల నీరు ఆంధ్ర ప్రదేశ్‌లో ఇదివరకే వినియోగించుకోవడం జరిగింది ఇక భాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణంకోసం 149 టి. యం. పి అడుగుల నీరు కావాలి ఈ లెక్కన ఈ ప్రణాళికాంతం కొరకు రాష్ట్రానికి 57 టి. యం పి అడుగుల నీటిలోటు ఏర్పడుతున్నది ఈ ప్రణాళిక పథకాలకు పరిపోను వాటాగన ప్రణాళిక కోసం 40 టి. యం. పి. అడుగుల నీరు మిగులుతున్నది.

అల్ప-మధ్యాదాయ వర్గాల సంక్షేమంపట్లు ఉపేక్ష

రాజ్యసభలో శ్రీ సంజీవయ్య ఆరోపణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (పి టి ఐ)

కామే గొప్ప నీతిరులు మన్న భావంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ అల్ప మధ్యాదాయ వర్గాల సంక్షేమాన్ని ఉపేక్షిస్తున్నదని సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె సంజీవయ్య నేడు రాజ్యసభలో ఆరోపించారు.

ఆర్థిక బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో పాల్గొంటూ ఆయన తమ ఆర్థికతను ఉత్పత్తిచేయకుండా పాలన ప్రజల పరిస్థితులనుకూడా పరిశీలించాలని ఆర్థిక శాఖను కోరారు.

ప్రభుత్వ విధానాల ఫలితంగా విదేశ మారక దవ్య భావంవల్ల పారిశ్రామికవేత్తలు విదేశాలకు వెళ్ళిపోవడం, స్వంత సంస్థలను నిర్మించుకోవాలని పారిశ్రామికవేత్తలు విదేశాలకు వెళ్ళడం జరుగుతోందని అన్నారు

ప్రభుత్వబంగారం కట్టాలో విధానాన్నికూడా ఆయన విమర్శిస్తూ తక్షణ వ్యయాన్ని పరిశీలించేందుకై ఉన్నతస్థాయిలో కమిటీని నియమించాలని అన్నారు.

బిలుపై జరిగిన చర్చకు ఆర్థికమంత్రి శ్రీ మొరార్జి దేశాయ్ నేడు సమాధానం యిస్తారు

సభ్యుడు శ్రీ దయాభాయ్ పటేల్ (స్వ) పరిపాలనా శాఖలు గాని మీ ప్రాంతాలను చారిత్రక స్థితికి దిగజార్చేవి ఖర్చు అవలంబిస్తున్నవిని విమర్శించారు.

అధిక పన్నుల విధింపును గురించి వస్తూస్తూ ఉన్నతస్థాయిలో జరుగుతున్న దుబారాను ఆర్థికట్టడానికి ఎట్టి చర్యలను గైకొనడం లేదని అన్నారు

శ్రీరోహన్‌దాలే (పి యస్ పి) మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధిలో ఏర్పడిన ఆటంక పరిస్థితిని తొలగించడానికి ఘట్టి చర్యలకు జరపాలని అన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల నిర్వహణ సమర్థవంతంగా కొనసాగడానికి బాటపై గట్టి అదుపు ఉండాలని శ్రీ దాలే శ్రీ ఎడి మణి విజ్ఞప్తి చేశారు.

పేదరికాలను నిర్మూలించ పొదుపు పథకం నుండి మినహాయింపు యివ్వాలని శ్రీ వి యం. చోద్రియా కోరారు.

ఆర్థిక లావాదేవీల విషయంలో పెద్దపెద్ద పారిశ్రామికవేత్తల పక్షపాతికు ఆర్థిక మంత్రి లొంగారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోవిందన్ నాయర్ శ్రీ శీలభద్రయాజీ అన్నారు.

కాశ్మీర్ ఎల్లప్పటికీ ఇండియాలో అంతర్భాగమే: ప్రధాని బక్షి ఉద్ఘాటన

రోహ్‌టక్ ఏప్రిల్ 25 (పి టి ఐ)

కాశ్మీర్ తప్పనిసరిగా ఇతరత సమస్యపై ఇండియా, పాకిస్తాన్ దేశాలు ప్రస్తుతం జరుపుతున్న చర్చ పరంపర వల్ల కాశ్మీర్ ప్రతిపత్తికి సంబంధించి సంతమటుకు ఎట్టిమార్పు ఉండబోదని ప్రధాని బక్షి గులాం మహమ్మద్ నేడిక్కడ అన్నారు.

రోహ్‌టక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇప్పటికే కాశ్మీర్ చర్చలకై ఐదు పనగా వేళాలు జరిగాయని, మరో ఆరు జరిగినా కాశ్మీర్ పరిస్థితి పత్తి మారబోదని శ్రీ బక్షీ అన్నారు

ఇది వరలోనూ ఇకముందట ఎప్పటికీ కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే నని. పరిస్థితి మార్పుడంలో ప్రజలు చంలోని ఏళ్ళక్తి పరిపక్వత కాసేర దని "కాశ్మీర్ ఇప్పుడున్నట్లే ఇకపై ఉంటుంది" అని అయన అన్నారు.

లావోస్ సమస్యపై చర్చలకు హారిమన్ మాస్కో ఆగమనం

మాస్కో ఏప్రిల్ 25 (రాయిటర్)

లావోస్ పై చర్చలు జరిపే నిమిత్తం అమెరికా విదేశాంగ శాఖలోని ఉప కార్యదర్శి శ్రీ అవరెల్ హారిమన్ నేడు ఇక్కడకు వచ్చారు"

లావోస్ పై అంగీకారం కుదుర్చుకోవడానికి యత్నించే నిమిత్తమే ఇక్కడకు వచ్చానని పత్రికా విలేకులతో హారిమన్ అన్నారు

1961లో కెన్నెడీతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని కృశ్చేవ్ పాటించదలచలేదనడానికి కారణం కనిపించడంలేదని అయన అన్నారు.

మాస్కో పయనం

లండన్ ఏప్రిల్ 25 (రాయిటర్)

లావోస్ పరిస్థితిపై కృశ్చేవ్ తో చర్చించ గలవనే ఆశిస్తున్నానని మాస్కో పయనమవుతూ అవరెల్ హారిమన్ నేడు ఇక్కడ అన్నారు

1961లో వియన్నాపద్ధ శిఖరాగ్ర సమావేశం జరిగిన సందర్భంలో లావోస్ పై కెన్నెడీతో కుదుర్చుకొన్న ఒప్పందం పై పట్టు కృశ్చేవ్ విశ్వాసం ప్రకటిస్తున్నారనే తన విశ్వాసమని పత్రికా విలేకరులతో వ్యక్తంగిస్తూ అయన అన్నారు.

లావోస్‌లో ఆర్థిక పరిస్థితి నెలకొనడానికి అమెరికాదే కారణమని గ్రామికో చేసిన ఆరోపణ పూర్తిగా అవాస్తవమైనదని అయన అన్నారు.

అగ్నేయాసియాలో సీటో కూటమి సైనిక విన్యాసాలు జరపాలనే యోచన ఎప్పటినుండో ఉన్నదని ఇది మామూలు కార్యక్రమమే అనిమరో ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

హారిమన్‌కు ఆదేశం

వాషింగ్టన్ ఏప్రిల్ 25 (రాయిటర్)

లావోస్ పరిస్థితిపై చర్చలు జరిపే నిమిత్తం మాస్కో వెళ్ళవలసినదని అవెరెల్ హారిమన్‌ను కెన్నెడీ ఆదేశించారు.

సీటో ఒప్పందం క్రింద సైనిక విన్యాసాలకై మూడువేల మందిగల సైనిక దళాలను వచ్చేనెలలో థాయిలాండు పంపనున్నట్టు అమెరికా రక్షణ శాఖ నిన్న ప్రకటించింది లావోస్ శాంతి పునరుద్ధరణకే ఈ రెండు చర్యలూ తీసుకొన్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

లావోస్‌లో ఇటీవల ప్రజ్వరిల్లిన పోరాటంపై హారిమన్ ప్రస్తావం బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు ఈ సంప్రదింపుల అనంతరం ఆయన నేడు మాస్కో వెళ్ళారు రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోతో ఆయన చర్చలు జరుపుతారు

శ్రీ హారిమన్ లోగడ రష్యాలో రాయబారిగా పనిచేశారు. లావోస్ తటస్థత్వంపై జెనీవా ఒప్పందాన్ని రూపొందించిన వారిలో ఈయన ఒకరు. కెన్నెడీ మండి కృశ్చేవ్‌కు ఒక సందేశం తీసుకు వెళ్ళారు

కెన్నెడీ ఆశాభావం

లావోస్ తటస్థత, స్వాతంత్ర్యాలను సమర్థించడం ద్వారా లోగడ తాను చేసిన వాగ్దానాలను రష్యా నిలబెట్టుకోగలదనే ఆశాభావాన్ని కెన్నెడీ ప్రకటించారు.

థాయ్‌లాండ్‌కు పంపే దళాలలో నైమానిక దళం కూడా ఉండవచ్చు. వచ్చే జూన్ మధ్యలో అగ్నేయాసియా రక్షణ కూటమి సైనిక విన్యాసాలు జరిపే నిమిత్తమై ఈ దళాలను థాయ్‌లాండ్ పంపుతున్నట్టు అధికారికంగా పత్రికటించారు. కాని థాయ్‌లాండ్ స్వాతంత్ర్య పరిరక్షణకు అమెరికా కృతనిశ్చయమై ఉన్నదని కమ్యూనిస్టులకు తెలపడానికే ఈ వ్యూహాన్ని నిశ్చయనీయంగా తెలుస్తున్నది

జార్స్‌వైదానంలో ప్రశాంతత

తటస్థ పాథెట్ లావో సైనికుల మధ్య గత రాత్రి ఏమీ సంఘటనలు జరగలేదనీ పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదనీ వార్తలు చేరాయి.

హరిజన, గిరిజనులకు ప్రమోషన్లలో రిజర్వేషను

త్వరలోనే కేంద్రనిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 [పి టి ఐ.]

ప్రమోషన్ ద్వారా భర్తీచేసే నిలకడ గ్రేడు ఉద్యోగాలను షెడ్యూలుకులాలు తెగలకు [హరిజన గిరిజన] చెందిన ఉద్యోగులకు ప్రత్యేకించే సమస్యపై కేంద్రప్రభుత్వంలోపే ఒక నిర్ణయాన్ని గైకొనగలదని దేశీయాగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీమతి మరకతం చంద్రశేఖర్ నేడు రాజ్యసభలో అన్నారు.

సభ్యుడు శ్రీ వి. డి ఖోఖార్ గారికు సమాధానమిస్తూ ఆమె ఇంతకు పూర్వం హోం మంత్రిత్వశాఖ పెట్టిన రిజర్వేషనూ చేయలేదని రైల్వే మంత్రిత్వ శాఖ మాత్రమే దానిని ప్రవేశపెట్టిందని దాని చెల్లుబాటును సవాలు చేశారని అయితే సుప్రీంకోర్టు దీన్ని ఆమోదించిందని అన్నారు.

ఈ విషయంపై నిర్ణయాన్ని గైకొనడానికి ఎంతకాలం పడుతుందని ప్రశ్నించగా సంవత్సరం లోపుగా గైకొంటామని ఆమె సమాధాన మిచ్చారు.

కొచ్చిన్‌లో నూనెశుద్ధి కర్మాగారం ప్రైవేట్ రంగంలో స్థాపన

శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 25 (పి టి ఐ)

కొచ్చిన్ ఫిలిప్స్ పెట్రోలియం కంపెనీ సహాయంతో నూనె శుద్ధి కర్మాగారం నెలకొల్పుతున్నందు వల్ల ప్రభుత్వ పారిశ్రామిక విధానం తీర్మానం మండి వైదొలగుతున్నట్లేమీ కాదని కేంద్ర గనులు ఇంధన శాఖలమంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు రాజ్యసభలో మాట్లాడుతూ అన్నారు.

అధికసంఖ్య షేర్లు ప్రభుత్వానివే ఉండగలవని, తక్కినవేమ్లు "మాకు ఆమోదనీయమైన వ్యక్తులు సంస్థల కోసం" వదలివేయడం జరుగుతుందని అయన అన్నారు.

ఈకర్మాగారాన్ని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే స్థాపించడానికి వీలు లేక పోయిందా అని శ్రీ విశేశ్వర్ ఘోష్ ప్రశ్నించారు.

మాటికి మారుపాట్ల ప్రభుత్వ రంగంలో నూనెశుద్ధి కర్మాగారం నెలకొల్పడం మంచిదేనని పారిశ్రామిక విధానం తీర్మానం విధించిన పరిమితులను దాటకుండా ఉండటం అవసరమేకదా అని అయన అన్నారు.

కొచ్చిను రిఫైనరీలో షేర్లాలకు వాటాలుస్తున్నారా అని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించగా ఈ ప్రతిపాదనలన్నీ పరిశీలనలో ఉన్నాయని మంత్రిసమాధానమిచ్చారు

49 శాతం వాటాలు విదేశ పెట్టుబడిదారులకు ఇవ్వటం జరగటంలేదని దేశంలోనే కొన్ని సంస్థలకు ఇవ్వటం జరుగుతుందని శ్రీమాలవీయ తెలియజేశారు.

రిఫైనరీ కొచ్చిన్‌లో ఏర్పాటు చేయాలన్న నిర్ణయం పారిశ్రామికాభివృద్ధులను పరిశీలించిన తరువాతనే చేయడం జరిగిందని మంత్రి శ్రీ గురుపాదస్వామి ప్రశ్నకు సమాధానం చెప్పారు

కోపెన్ హాగెన్‌కు భారతదేశంపై పుస్తకాల బహూకరణ

న్యూఢిల్లీ ఏప్రిల్ 25

డెన్మార్కులోని భారత రాయబారి శ్రీ కె. ఎం. కన్నంపిళ్ళే కోపెన్ హాగెన్‌లోని రాష్ట్ర విశ్వవిద్యాలయానికి భారతదేశంపై కొన్ని పుస్తకాలను 1948 ఏప్రిల్ 21 న బహూకరించారు.

హిమ సమాధులనుండి చైనీస్ మృతదేహాల తరలింపు

రోహ్‌టక్ ఏప్రిల్ 25

లడఖ్, అక్సాయ్‌చిన్‌లలోని అత్యున్నత ప్రాంతాలలో మంచు కరిగి శీతోష్ణస్థితి అనుకూలించడంతో చైనీయులు మరణించిన తమ సైనికుల దేహాలను తరలించుకు పోవడం ప్రారంభించారని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నేడిక్కడ బహిరంగ సభలో ప్రకటించారు.

బూగాటో సమీపంలో 14 మంది హత్య

బందిపోటు ముఠాదారుణ కృత్యం

బూగాటో ఏప్రియల్ 25 (రాయిటర్)

ఇక్కడకు పశ్చిమోత్తర దిశలో 50 మైళ్ళ దూరానగల గ్యాడు వాస్ పట్టణంలో ఒక బిడ్డ, పెక్కుమంది స్త్రీలతో సహా 14 మంది రైతులను బందిపోటు దొంగలుని న్న ఉదయం హత్య చేసారు

4వ దిగ్విజయ సంయుక్త వారం!
శ్రీ హరిహర మూవీస్ వారి
తల్లి బిడ్డలు

నటీనటులు: కృష్ణకుమారి, రాజశ్రీ హేమలత హరనాథ్, నాగయ్య, లింగమూర్తి శివరావు మీనాకుమారి.
దర్శకత్వం పి. ఎస్. శ్రీనివాసరావు
సంగీతం బి. శంకరరావు (హైదరాబాద్)
దిల్‌షాద్ హైదరాబాద్
రాజేశ్వర్ సికిందరాబాద్
ఆటల సమయాలు: 2-45, 6-00, 9-30
—శ్రీ వేమన్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్—



బసంత్-హైదరాబాద్ నటరాజ్-సికిందరాబాద్
రోజు 3 ఆటలు: 2-00, 6-00 9-30
రాజరాజేశ్వరి వరంగల్ | మోహన్ నిజామాబాద్ | సుందర్ ఖమ్మం

చిత్ర నిర్మాతలకు క్రమ శిక్షణా నియమావళి

స్వచ్ఛందంగా రూపొందించుకోవాలని శ్రీ గోపాలరెడ్డి సూచన

బొంబాయి. ఏప్రిల్ 25 (పి టి ఐ)

భారత చలనచిత్రనిర్మాతలు తమకుతామే పర్యవర్తనా నియమావళిని రూపొందించికొని పంయమాన్ని పాటిస్తూ చిత్రాలు నిర్మించాలని కేంద్ర సమాచార ప్రసార శాఖలమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇక్కడ ఉద్బోధించారు.

మరాఠీ ఫిలిం ఫెస్టివల్ మందిరంగా అవార్డుల బహూకరణోత్సవంలో మాట్లాడుతూ శ్రీగోపాలరెడ్డి పై విధంగా అన్నారు.

"కళారంగం స్వేచ్ఛకు భంగం కలిగించడం ప్రభుత్వ ఉద్దేశం కాదు కళాసృష్టికి సంపూర్ణ స్వేచ్ఛ ఉండాలి కాబట్టి నిర్మాతలు తమ బాధ్యతల్ని గుర్తెరిగి ఇంకా ఉత్తమ స్థాయికి చెందిన చిత్రాలు నిర్మించాలి" అన్నారు శ్రీ గోపాలరెడ్డి

దాదాసాహెబ్ ఫాల్కే మొట్టమొదటి చిత్రం నిర్మించిన నాటినుండి చలన చిత్ర పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందినదని హిందీ చిత్రాలు దేశమంతటా ప్రజల మన్నన పొందుతున్నాయనీ ప్రాంతీయ భాషలలో చిత్రాలకు కూడా ఎంతో అవకాశం ఉందని అయన అన్నారు.

భారతీయభాషలలో రచయితలు కృషిపై సమగ్రగ్రంథం

ప్రచురించాలని రాష్ట్రసాహిత్య అకాడమీ నిర్ణయం

హైదరాబాదు ఏప్రిల్ 25 పి. టి. ఐ

భారతీయభాషల సాహిత్యాభివృద్ధికై మహిళా రచయితలు వహించినపాత్రకు సంబంధించి కూలంకషమైన సమాచారాన్ని సేకరించే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు. భారతీయ భాషలలో మహిళా రచయితలు అన్న సంకలన సంపుటిని ప్రచురించడానికి సంకల్పించారు.

అకాడమీ కార్యదర్శి శ్రీ డి రామానుజరావు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ సంచికకు వ్యాసాలను సమర్పించేందుకై, వివిధ భాషల సాహిత్యవేత్తలను ఆహ్వానించిందని. ఈ పంచిక ముద్రణాలయ ప్రతి జులై నాటికల్లా సిద్ధంకాగలదని అన్నారు.

1957 లో సాహిత్య అకాడమిని స్థాపించినప్పటి నుండి, సాహిత్యాభివృద్ధికై చేసిన కృషినిగురించి వివరిస్తూ యితర గ్రంథాలతోపాటు, తెలుగు విజ్ఞాన సర్వస్వం, తెలుగులో ప్రచురించిన ప్రచురితంకాని గ్రంథాల వివరాలపట్టి తెలుగులో పారిభాషిక శబ్ద సంగ్రాహి సారాన్ని ప్రచురించాలని సంకల్పించామని అన్నారు.

తెలుగు సాహిత్యంలో జాతీయ అవార్డును పొందిన తెలుగుకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు అకాడమీ తరఫున రేపు సన్మానం జరుగుతుందని అన్నారు.

స్వరణ్ సింగ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

దింపులు జరపాలని భారత, పాకిస్తాన్ పరిశీలనదారులు రెండూ భావించాయని అయన అన్నారు.

ఇరు దేశాల వైఖరులలోను ఎంత వ్యత్యాసం ఉన్నప్పటికీ కాశ్మీర్ సమస్యపరిష్కారానికి శాంతియుత విధానాలను అనుసరించడము పరస్పర సంప్రదింపులు కొనసాగించడమే సరైన మార్గమని ఉభయ దేశాల విశ్వాసమని అయన అన్నారు

చర్చల వివరాలను వెల్లడించరాదని ఇరుదేశాల ప్రతినిధి వర్గాలు అంగీకరించాయని తచ్చాలా అవసరమైన అభిప్రాయ భేదాలు ఉత్పన్నం కాకుండా ఉంటాయనీ అయన అన్నారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇరు దేశాలలోనూ ఊహాగానాలు జరుగుతున్నాయని అయన అన్నారు.

నేడే మధ్యాహ్నం 12-30 గంటలకు విడుదల!
అత్యద్భుతమైన సంగీత, ప్రణయ రసప్రధాన చిత్రం -
నవకేతన్ వారి
తేరే ఘర్ కే సామ్నే

నటీనటులు: దేవానంద్, నూతన్, ప్రవీణ్ చౌదరి రషీద్‌ఖాన్, హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓం ప్రకాష్
నిర్మాత దేవానంద్ | రచన, దర్శకత్వం విజయానంద్ | సంగీతం ఎస్. డి. బర్మన్
లిబర్టీ ఐషీర్ బాగ్ | ప్రకాశ్ మంగళ్‌హాట్ | మనోహర్ సికిందరాబాద్
మూడు థియేటర్లలో ఎడ్వాన్స్ బుకింగ్ పగలు 10-00 మొదలు 1-00 వరకు, తిరిగి మామూలు ఆటల సమయాలలోను గలదు.
నేడు, రేపు, ఆదివారం రోజు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్—